PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 327 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- గురువారం 20 నవంబర్ 2025


**వచ్చే దసరా నాటికి ఉప్పల్ కారిడార్**




**ఒంటరి వాళ్ళమని బాధపడొద్దు**




# అందరినీ ప్రేమించు.. అందరినీ సేవించు

**ఆయన భౌతికంగా లేకున్నా మనతోనే ఉన్నారు**

**ఆయన అందించిన సేవలు చిరస్థాయిగా నిలిచాయి**

**సత్యసాయి శత జయంత్యుత్సవాల్లో ప్రధాని మోడీ**



**పుట్టపర్తి,నవంబర్19(పీసీడబ్ల్యూ న్యూస్):** సత్యసాయి జయంత్యుత్సవాల్లో పాల్గొనడం తన అదృష్టమని ప్రధాని మోదీ అన్నారు. పుట్టపర్తిలో నిర్వహించిన సత్యసాయి శత జయంత్యుత్సవాలకు ఆయన హాజరై మాట్లాడారు. విశ్వప్రేమకు ప్రతిరూపంగా సత్యసాయి జీవించారు. భౌతికంగా బాబా లేకున్నా... ఆయన ప్రేమ మనతోనే ఉంది. సత్యసాయి బోధనల ప్రభావం దేశమంతా కనిపిస్తోంది. కోట్ల మంది ఆయన భక్తులు మానవ సేవ చేస్తున్నారు. సత్యసాయి ప్రేమ సూత్రాలు ఎందరినో ఆలోచింపజేశాయన్నారు. బాబా బోధనలు లక్షల మందికి మార్గం చూపాయి. 'అందరినీ ప్రేమించు.. అందరినీ సేవించు'.. ఇదే ఆయన నినాదం. చాలా మంది జీవితాలను సత్యసాయి సమూలంగా మార్చేశారు. లక్షల మందిని సేవామార్గంలో నడిపించారు. ప్రజల కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టారు. తాగునీరు, వైద్యం, విద్య వంటి రంగాల్లో విశిష్ట సేవలు అందించారు. మిగతా2లో...



## బాబా బోధనలు మార్గదర్శనం చేశాయి

**శతజయంతి ఉత్సవాల్లో క్రికెటర్ టెండూల్కర్**

**పుట్టపర్తి, 19(పీసీడబ్ల్యూ న్యూస్):** సత్యసాయి బాబా బోధనలు నాలో ఎంతో ప్రేరణను ఇచ్చాయని.. ఐదేళ్ల వయస్సులో ఉన్నప్పుడు తన వెంట్రుకలు సత్యసాయిలా ఉన్నాయనే వారని మాజీ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ తెలిపారు.. తమ మదిలో ఎన్నో ప్రశ్నలకు మిగతా2లో...

**ఎందరినో ప్రభావిత చేసిన**

## సత్యసాయిబాబా

**ఆధ్యాత్మిక వెలుగునిచ్చిన అరుదైన శక్తి బాబా**

**శతజయంతి ఉత్సవాల్లో డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్**




# పాలనలో ఇందిరాగాంధీ ఓ రోల్‌మోడల్

- ఆమె స్ఫూర్తితో ముందుకు సాగుతున్నాం
- ఇందిరకు ఘనంగా నివాళి అర్పించిన సిఎం
- జయంతి వేడుకల సందర్భంగా మహిళలకు చీరల పంపిణీ





**హైదరాబాద్,నవంబర్19(పీసీడబ్ల్యూ న్యూస్):** పరిపాలనలో ఇందిరా గాంధీ ఒక రోల్ మోడల్ అని సిఎం రేవంత్ రెడ్డి కొనియాడారు. బలహీన వర్గాలకు ఇందిరమ్మ పాలన సువర్ణ అధ్యాయమని సీఎం రేవంత్ చెప్పారు. భూ సంస్కరణలతో పేదలకు భూ పంపిణీ చేశారని గుర్తుచేశారు. పాకిస్తాన్‌ను విడగొట్టి బంగ్లాదేశ్‌ను ఏర్పాటు చేశారని, ప్రపంచ దేశాల బెదిరింపులకు ఇందిరమ్మ భయపడలేదని సీఎం రేవంత్ తెలిపారు. మాజీ ప్రధాని, దివంగత ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా.. నెక్లెస్ రోడ్డులోని ఇందిరా గాంధీ విగ్రహానికి సీఎం రేవంత్ రెడ్డి నివాళి అర్పించారు. మాట్లాడుతూ ఇందిరా గాంధీ స్ఫూర్తితో రాష్ట్రంలో ప్రజా పాలన చేస్తున్నామని, మహిళలకు మిగతా2లో...

## శతజయంతికి ఆహ్వానం అదృష్టం

**- బాబా సేవలు చిరస్మరణీయం: ఐశ్వర్యా రాయ్**




## మహిళల హక్కుల బలోపేతానికి కృషి

**రౌండ్ టేబుల్ సమావేశంలో మంత్రి సీతక్క**



**హైదరాబాద్,నవంబర్19(పీసీడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలో మహిళల అభివృద్ధి, ఆత్మవిశ్వాసం, హక్కుల బలోపేతం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని రాష్ట్ర పంచాయితీ రాజ్, మహిశలా శిశు, సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ అన్నారు. మహిళల సమస్యలు అనే అంశంపై రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ నేడు బేగంపేటలోని ప్రజా భవన్లో నిర్వహించిన మిగతా2లో...

**లొంగుబాటుకు ఎన్నో అవకాశాలు**

## ఇచ్చాం: బండి



**కరీంనగర్,నవంబర్19(పీసీడబ్ల్యూ న్యూస్):** నక్సలైట్లు అడవుల్లో చనిపోతుంటే.. అర్బన్ నక్సల్స్ పదవులు అనుభవిస్తున్నారని కేంద్ర మంత్రి బండి సంజయ్ మరోమారు తీవ్రంగా వ్యాఖ్యానించారు. అమాయక నక్సలైట్లను రెచ్చగొట్టి వాళ్ల చావులకు కారకులయ్యారని విమర్శించారు. కరీంనగర్ జిల్లా హుజూరాబాద్‌లో ఆయన మాట్లాడారు. నక్సల్స్ లొంగిపోవాలని పదేపదే కేంద్రం హెచ్చరిస్తూ మిగతా2లో...



**నేడు బీహార్ సిఎంగా మరోమారు**

## నితీశ్ ప్రమాణం

**పదోసారి ప్రమాణం చేయబోతున్న నితీశ్**

**ఎన్‌డిఎ నేతగా ఏకగ్రీవంగా ఎంపిక..గవర్నర్‌కు రాజీనామా**

**నేటి ప్రమాణోత్సవానికి మోడీ, అమిత్ షా తదితరుల హాజరు**

**పాట్నా,నవంబర్19(పీసీడబ్ల్యూ న్యూస్):** బిహార్‌లో నితీశ్ కుమార్ సారథ్యంలో ఎన్డీయే కొత్త ప్రభుత్వం గురువారం కొలువు తీరనుంది. బిహార్ ప్రస్తుత అసెంబ్లీ గడువు ముగియనుండటంతో ముఖ్యమంత్రి పదవికి మిగతా2లో...

## ఐ బొమ్మ రవికి పోలీస్ కస్టడీ

**- ఐదురోజుల కస్టడీకి కోర్టు అనుమతి**



**హైదరాబాద్,నవంబర్19(పీసీడబ్ల్యూ న్యూస్):** పైరసీ సైట్ 'ఐబొమ్మ' నిర్వాహకుడు ఇమంది రవి అరెస్టైన తరవాత పోలీసులు కస్టడీ కోరారు. ఈ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ప్రధాన నిందితుడు రవి కస్టడీకి అనుమతిస్తూ హైదరాబాద్ నాంపల్లి కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఐదు రోజుల మిగతా2లో...

## పిఎం కిసాన్ నిధులు విడుదల చేసిన మోడీ



**చెన్నై,నవంబర్19(పీసీడబ్ల్యూ న్యూస్):** రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం- కిసాన్ నిధులు విడుదలయ్యాయి. ఈ పథకం కింద 21వ విడత నిధులను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తమిళనాడులోని కోయంబత్తూరులో నిర్వహించిన ఓ కార్యక్రమంలో విడుదల చేశారు. మిగతా2లో...

**జూబ్లీహిల్స్‌లో దొంగ ఓట్లతో**

# గెలుపు

**ఎలా గెలిచారో రేవంత్‌కు తెలియదా**

**బీఆర్ఎస్‌కు భయపడి అజారుద్దీన్‌కు మంత్రి పదవి**

**జూబ్లీహిల్స్ నాయకులతో వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్**



**హైదరాబాద్,నవంబర్19(పీసీడబ్ల్యూ న్యూస్):** జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎలా గెలిచిందో రేవంత్‌రెడ్డి అంతరాత్మకు తెలుసునని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. కర్నాటక నుంచి మనుషులను తీసుకువచ్చి దొంగ ఓట్లు వేయించారన్నారు. షేక్‌పేట, ఎర్రగడ్డలో రిగ్గింగ్‌కు పాల్పడ్డారన్నారు. రాయించి, వేయించుకున్న ఓట్లతో జూబ్లీహిల్స్‌లో గెలిచారన్నారు. తెలంగాణ భవన్‌లో బుధవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు, ఇన్‌చార్జీలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మాజీ మంత్రులు హరీశ్‌రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యేలు, మాగంటి సునీత హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, కార్యకర్తల కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలకు సంబంధించి చర్చించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. మాగంటి సునీతకు బీఆర్ఎస్ అండగా మిగతా2లో...

## సింగరేణి భవన్ వద్ద కవిత ఆందోళన

**- అదుపులోకి తీసుకున్న పోలీసులు**



**హైదరాబాద్,నవంబర్19(పీసీడబ్ల్యూ న్యూస్):** నాంపల్లిలోని సింగరేణి భవన్ వద్ద ఆందోళనకు దిగిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సింగరేణిలో డిపెండెంట్ ఉద్యోగాల్ని పునరుద్ధరించాలని కోరుతూ తెలంగాణ జాగృతి, హెచ్ఎంఎస్ ఆధ్వర్యంలో సింగరేణి భవన్ ముట్టడికి యత్నించారు. సింగరేణి సమస్యలను పరిష్కరించలేని అసమర్థ ప్రభుత్వమని దుయ్యబట్టారు. కార్మికుల కోసం మెడికల్ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈక్రమంలో.. కవితతో పాటు హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్, అధ్యక్షుడు తిప్పారపు సారయ్య సహా పలువురు నాయకులను నాంపల్లి పోలీసులు అదుపులోకి తీసుకుని ఠాణాకు తరలించారు. సింగరేణి భవన్‌ను కవిత ముట్టడిస్తుందన్న సమాచారంతో పోలీసుల భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కాగా.. పోలీసుల కళ్లుగప్పి ఆమె ఆటోలో సింగరేణి భవన్‌కు చేరుకుని ముట్టడికి ప్రయత్నించారు.

# నేడు బీహార్ సిఎంగా మరోమారు నితీశ్ ప్రమాణం

(మొదటి పేజీ తరువాయి)

నితీశ్ కుమార్ బుధవారం సాయంత్రం రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్‌ను సమర్పించారు. ఎన్డీయే సభ్యుల మద్దతు లేఖను గవర్నర్‌కు అందజేశారు. ప్రభుత్వ ఏర్పాటుకు తమను ఆహ్వానించాలని గవర్నర్‌ను కోరారు. ఇందుకు గవర్నర్ సానుకూలంగా స్పందించారు. నితీశ్ రాజీనామాను వెంటనే ఆమోదించారు. నితీశ్ వెంట గవర్నర్‌ను కలిసి వారిలో ఎల్‌జేపీఆర్‌వీ చీఫ్ చిరాగ్ పాశ్వాన్, ఆర్‌ఎల్‌ఎం చీఫ్ ఉపేంద్ర కుష్వాహ తదితరులు ఉన్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటు దిశగా బుధవారం ఉదయం నుంచి పాట్నాలో వేగంగా పరిణామాలు చోటుచేసుకున్నాయి. జేడీయూ ఎమ్మెల్యేలు సమావేశమై పార్టీ శాసనసభా పక్ష నేతగా నితీశ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బీజేపీ లెసిస్లేచర్ పార్టీ నేతలు సైతం సమావేశమై పార్టీ నేతలు సామ్రాట్ చౌదరి, విజయ్ సిన్హా ఉప ముఖ్యమంత్రులుగా తిరిగి కొనసాగించాలని నిర్ణయించారు. అనంతరం ఎన్డీయే సమావేశం జరిగింది. ఈ సమావేశంలో దిలీప్ జైశ్వాల్, సామ్రాట్ చౌదరి, చిరాగ్ పాశ్వాన్, కేశవ్ ప్రసాద్ మౌర్య, విజయ్ కుమార్ సిన్హా, రాజు తివారి సహా ఎన్డీయేకు చెందిన 202 మంది ఎమ్మెల్యేలు హాజరయ్యారు. ఎన్డీయే లెజిస్లేచర్ పార్టీ నేతగా నితీశ్ కుమార్ పేరును సామ్రాట్ చౌదరి ప్రతిపాదించగా, ఎమ్మెల్యేలంతా బలపరిచారు. దీంతో నితీశ్ 10వ సారి ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టేందుకు మార్గం సుగమమైంది. ఈ సమావేశానంతరం నితీశ్ సారథ్యంలోని పలువురు నేతలు గవర్నర్‌ను కలుసుకున్నారు. మరోవైపు, నితీశ్ ప్రమాణస్వీకార కార్యక్రమానికి భారీ ఎత్తున ఏర్పాట్లు జరుగుతున్నాయి. పాట్నాలోని గాంధీ మైదానంలో 20వ తేదీ మధ్యాహ్నం 11.30 గంటలకు ప్రమాణస్వీకారం ఉంటుంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, పలువురు కేంద్ర మంత్రులు, ఎన్డీయే పాలిత ప్రాంతాల ముఖ్యమంత్రులు ఈ ప్రమాణస్వీకారోత్సవానికి హాజరవుతున్నారు. దీంతో బిహార్‌లో నూతన ప్రభుత్వ ఏర్పాటుకు రంగం సిద్ధమైంది. తదుపరి ముఖ్యమంత్రిగా నీతీశ్ కుమార్ ఖరారయ్యారు. ఈ మేరకు ఎన్డీయే శాసనసభాపక్ష సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు.. తమ కూటమి నేతగా నీతీశ్‌ను ఎన్నుకున్నారు. జేడీయూ సుప్రీం నితీశ్ కుమార్ ఎన్డీయే (ఔఅం) నేతగా బుధవారంనాడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దీంతో ఆయన బిహర్ ముఖ్యమంత్రిగా 10వ సారి ప్రమాణస్వీకారానికి మార్గం సుగమమైంది. కొత్త మంత్రివర్గంలో బీజేపీ నేతలు సామ్రాట్ చౌదరి, విజయ్ సిన్హా తిరిగి ఉప ముఖ్యమంత్రులుగా కొనసాగనున్నారు. ఈ మేరకు బీజేపీ ఎల్పీ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ఇటీవల వెలువడిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ఎన్డీయే 243 స్థానాల్లో 202 స్థానాలు గెలుచుకుని అఖండ విజయం సొంతం చేసుకుంది. ఎన్డీయే ప్రధాన భాగస్వామ్య పార్టీ అయిన బీజేపీ 89 సీట్లు గెలుచుకుని బిహార్‌లో ఏకైక పెద్ద పార్టీగా నిలిచింది. ఆ తర్వాత స్థానంలో 85 సీట్లతో ఆర్జేడీ నిలిచింది. ఎన్డీయే కూటమిలోని ఎల్‌జేపీఆర్‌వీ 19 సీట్లు, హెచ్ఏఎం 5, ఆర్ఎల్ఎం 4 సీట్లు గెలుచుకున్నాయి.

# పాలనలో ఇందిరాగాంధీ ఓ రోల్‌మోడల్

(మొదటి పేజీ తరువాయి)

స్థానిక సంస్థల్లో ప్రాతినిథ్యం ఇస్తున్నామని సీఎం చెప్పారు. వెయ్యి ఆర్టీసీ బస్సులకు మహిళలను ఓనర్లను చేశామని గుర్తుచేశారు. ఇందిరాగాంధీ పాలన దేశానికి దిక్సూచి అని సీఎం రేవంత్ కొనియాడారు. వైఎస్ఆర్ హయంలో 25 లక్షల ఇందిరమ్మ ఇండ్లు కట్టించారని, డబుల్ బెడ్రూం ఇండ్లు ఇస్తామని చెప్పి బీఆర్ఎస్ మోసం చేసిందని సీఎం విమర్శించారు. రాష్ట్రంలో 4 లక్షల ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తున్నామని, ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో మహిళలను భాగస్వామ్యులను చేస్తున్నామని సీఎం రేవంత్ చెప్పారు. 65 లక్షల చీరలను గ్రామీణ ప్రాంతాల ప్రజలకు పంపిణీ చేస్తామని, డిసెంబర్ 9 వరకూ ఇంటింటికీ చీరల పంపిణీ కొనసాగిస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కోటి మంది మహిళలకు కోటి చీరలు పంపిణీ చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. మార్చి ఫస్ట్ నుంచి 8 వరకూ రెండో విడతలో చీరల పంపిణీ ఉంటుందని, రెండో విడతలో 35 లక్షల చీరలను పట్టణాల్లో పంపిణీ చేస్తామని సీఎం రేవంత్ తెలిపారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ చీరల పంపిణీని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. పలువురు మహిళలకు చీరలను ఆయన పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ, వాకిటి శ్రీహరి, కొండా సురేఖ, సీతక్క పాల్గొన్నారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయనున్నారు. నేటి నుంచి తెలంగాణ తల్లి అవతరణ దినోత్సవం డిసెంబరు 9 నాటికి గ్రామీణ ప్రాంతాల్లో చీరల పంపిణీ ప్రక్రియను పూర్తి చేయనున్నారు. రెండో దశలో మార్చి 1 నుంచి అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి 8 వరకు పట్టణ ప్రాంతాల్లో అందజేయనున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా చీరల పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పంపిణీని మండల కేంద్రాల్లో ఘనంగా నిర్వహించాలని చెప్పారు. ఇందుకు నియోజకవర్గానికో ప్రత్యేక అధికారిని నియమించనున్నట్లు తెలిపారు. మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేలా ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. మహిళలకు చీరలు పంపిణీ చేసి.. వారి వివరాలు సేకరించాలని ఆదేశించారు. దీని ద్వారా భవిష్యత్తులో సంక్షేమ పథకాలు వర్తిస్తాయని వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో 65 లక్షల మంది మహిళలకు, మున్సిపాలిటీల్లో 35 లక్షల మంది మహిళలకు చీరల పంపిణీ చేస్తామని వివరించారు. ఇందిరమ్మ స్ఫూర్తితో మా ప్రభుత్వం ముందుకు వెళ్తోంది. మహిళలు పెట్రోల్ బంకులు నిర్వహించుకునేలా ప్రోత్సహించాం. ఆర్టీసీలో వెయ్యి బస్సులకు మహిళలను యజమానులను చేశాం. మహిళల సంక్షేమంతో పాటు ఆర్థిక ఉన్నతి కలిగించే కార్యక్రమాలు చేపట్టాం. ఆడబిడ్డల పేరుతోనే ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నాం. రాజకీయాల్లోనూ మహిళలకు తగిన ప్రాధాన్యత కల్పించాం. కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలని లక్ష్యంగా పెట్టుకుని ప్రభుత్వం పనిచేస్తోంది. తెలంగాణ ఆడబిడ్డలకు ప్రభుత్వం తరఫున సారె పెట్టి గౌరవించాలని భావించాం. అందుకే కోటి మంది ఆడబిడ్డలకు కోటి చీరలు పంపిణీ చేయాలని నిర్ణయించాం. మహిళా మంత్రులు, మహిళా ఎమ్మెల్యేలు, మహిళా అధికారులు ఇందిరమ్మ చీర కట్టుకోవాలి. మీరే బ్రాండ్ అంబాసిడర్‌గా మారి ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని చాటాలని సీఎం అన్నారు.

# మహిళల హక్కుల బలోపేతానికి కృషి

(మొదటి పేజీ తరువాయి)

ఒక రోజు రౌండ్ టేబుల్ సమావేశానికి మంత్రి సీతక్క హాజరయ్యారు. పలువురు మహిళా ఐఏఎస్ అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్న ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, మహిళలు ఎదుర్కొంటున్న వివక్షతను రూపుమాపే విధంగా నిపుణులు, మేధావులు, అధికారుల సలహాలు తీసుకుంటామని అన్నారు. మహిళల సంక్షేమం, భద్రత విషయంలో ఎన్నో చట్టాలు ఉన్నా.. సమాజ పోకడల వల్ల కొన్నిసార్లు ఆచరణకు నోచుకోవటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలు తమ హక్కులు తెలుసుకోలేని పరిస్థితి కొన్నిసార్లు ఎదురవుతోందని అంటూ, ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో మహిళలకు విద్యా, ఉపాధి ఉద్యోగ, భద్రత విషయాల్లో ఎలాంటి ఫెసిలిటీస్ ఇవ్వాలి అన్న అంశాలపై చర్చించి నివేదిక రూపొందించాలని సూచించారు. మహిళా విధానము ఎలా ఉంటే బాగుంటుంది అనే అంశంపై రౌండ్ టేబుల్ కన్ఫరెన్స్ ద్వారా అభిప్రాయాలు తెలుసుకొని, ఇక్కడ వచ్చే సలహాలు, సూచన ప్రాతిపదికగా మరోసారి త్వరలో భారీ సదస్సును నిర్వహిస్తామని సీతక్క వెల్లడించారు. పిల్లలు, మహిళలు ఉపాధి విద్య అంశాల్లో ప్రభుత్వం ఇంకా ఏమి చేయాల్సి ఉందో తెలుసుకుంటామని చెప్పారు. ఎన్నో ఆటంకాలను ఛేదించి దేశ ప్రధానిగా ఈ దేశ అభివృద్ధి లో ముద్ర వేసిన ఇందిరా గాంధీ జయంతి మహిళలు ఆత్మగౌరవంతో ఎదగాలనీ ఇందిరా మహిళా శక్తి ద్వారా మహిళల ఆర్థిక సాధికారత కోసం తమ ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. మహిళా సాధికారత కోసం ప్రభుత్వాలు చట్టాలు, విధానాలు తీసుకొచ్చుకునే విధంగా.. మీరిచ్చే సూచనలు సలహాలు ఉపయోగ పడుతుందని, ఈ రౌండ్ టేబుల్ సమావేశం ఒక చర్చ మాత్రమే కాదు..భవిష్యత్తు మహిళా విధానానికి పునాది వేసే చారిత్రక ఘట్టమని స్పష్టం చేశారు. సీనియర్ ఐఏఎస్ అధికారులు శైలజా రామయ్యర్, అనిత రామచంద్రన్, దివ్య , దాసరి హరిచందన లతో పాటు వివిధ రంగా ల్లో ప్రముఖ మహిళా ప్రతినిధులు ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

# జూబ్లీహిల్స్‌లో దొంగ ఓట్లతో గెలుపు

(మొదటి పేజీ తరువాయి)

నిలిచిందన్నారు. సునీతాగోపీనాథ్ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యుల్లా పని చేశారన్నారు. వచ్చే కార్పొరేటర్ ఎన్నికల్లో కార్యకర్తల గెలుపు కోసం కాలికి బలపం కట్టుకొని తిరుగుతామన్నారు. కాంగ్రెస్, బీజేపీ ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడ్డాయని ఆరోపించారు. విషాదంలో ఉన్న హరీశ్‌రావు అంకితభావంతో పని చేశారని, స్థానిక ఎన్నికలే లక్ష్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో గెలుపు కోసం అందరి కృషి చేద్దామన్నారు. ఎవరికీ ఎలాంటి ఇబ్బంది ఉన్నా పూర్తి అండగా ఉంటామన్నారు. ఎవరికి సమస్య వచ్చినా తెలంగాణ భవన్‌కు రావొచ్చునన్నారు. డిసెంబర్‌లోగా సర్పంచ్, జిల్లా పరిషత్ ఎన్నికలు పూర్తయ్యే అవకాశం ఉందని, స్థానిక ఎన్నికలు పూర్తి కాగానే బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు చేపడుతామన్నారు. బూత్‌లవారీగా పటిష్టంగా పార్టీ కమిటీలు ఏర్పాటు చేస్తామన్నారు. జూబ్లీహిల్స్‌లో 407 బూతుల్లో ఒక్కో బూత్‌కు 10 మంది చొప్పున పార్టీని పటిష్టం చేసుకోవాలన్నారు. ఎక్కడ పోగొట్టుకున్నామో అక్కడే వెతుక్కోవాలని.. ప్రజా సమస్యలపై పోరాటం ఇప్పటి నుంచే మొదలుపెట్టాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. జీహెచ్ఎంసీ ఎన్నికలకు ఇప్పటి నుంచే గ్రౌండ్ వర్క్ చేయాలన్నారు. హరీశ్‌రావు మాట్లాడుతూ ఉప ఎన్నికల్లో అధికార పార్టీకి అనుకూలంగా ఉంటుందన్నారు. జూబ్లీహిల్స్‌లో సాంకేతికంగా మాత్రమే కాంగ్రెస్ గెలుపని.. జూబ్లీహిల్స్‌లో నైతిక గెలుపు సునీత, బీఆర్ఎస్ పార్టీదేనన్నారు. బీఆర్ఎస్ నేతలు అధైర్యపడాల్సిన అవసరం లేదని, పార్లమెంట్ ఎన్నికల్లో కేవలం 18వేల ఓట్లు మాత్రమే వచ్చాయని.. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో 75వేల ఓట్లు సంపాదించామని తెలిపారు. మైనారిటీల మద్దతు కోల్పోతున్నామని కాంగ్రెస్ గుర్తించిందని.. బీఆర్ఎస్‌కు భయపడి అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇచ్చారని, బీఆర్ఎస్‌ను చూసి కాంగ్రెస్ పార్టీ గడగడలాడిపోయిందన్నారు. కాంగ్రెస్, బీజేపీ, మజ్లిస్ ఒక వైపు, బీఆర్ఎస్ పార్టీ ఒంటరి పోరాటం చేసిందన్న హరీశ్.. అధికార దుర్వినియోగంతో గెలిచిన విషయం రేవంత్‌రెడ్డికి తెలుసునన్నారు. దుబ్బాక, హుజూరాబాద్ ఉప ఎన్నికల్లో ఓడిపోయినా తర్వాత ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలిచిందన్నారు. త్వరలోనే మళ్లీ కేసీఆర్ అధికారంలోకి వస్తారని, తమను ఇబ్బంది పెట్టిన ఎవరినీ వదిలిపెట్టమని హెచ్చరించారు. కేటీఆర్, తలసాని సహా తామంతా కలిసి కార్యకర్తలకు అండగా ఉంటామన్నారు. జీహెచ్ఎంసీ, ఇతర ఎన్నికలకు సిద్ధంగా ఉందామని హరీశ్‌రావు పిలుపునిచ్చారు.

# లొంగుబాటుకు ఎన్నో అవకాశాలు ఇచ్చాం: బండి

(మొదటి పేజీ తరువాయి)

వచ్చిందన్నారు. వారు జనజీవన స్రవంతిలో కలిస్తే మంచి భవిష్యత్ ఉండేదన్నారు. కానీ కొందరు పెడచెవిన పెట్టారని అన్నారు. నక్సలైట్లు చనిపోతే వాళ్ల తల్లిదండ్రులు, కుటుంబసభ్యుల గుండెకోత మీకేం తెలుసు? నక్సలైట్ల తుపాకీని సమర్థించిన వారు కూడా నేరస్థులేనని అన్నారు. కేంద్ర హోంమంత్రి మాటంటే మాటే. మార్చి లోపు మావోయిజాన్ని పూర్తిగా అంతమొందిస్తాంఅని బండి సంజయ్ అన్నారు. ఆ మేరకు నక్సలిజం అంతం అవుతుందన్నారు. వారికి ప్రజల మద్దతు లేదన్నారు.

# వచ్చే దసరా నాటికి ఉప్పల్ కారిడార్

● మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడి



**హైదరాబాద్,నవంబర్19(పీసీడబ్ల్యూ న్యూస్):** ఉప్పల్ - నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ పనులు 2026 దసరా నాటికి కచ్చితంగా పూర్తిచేస్తామని రోడ్లు భవనాలు శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. అందుకు అనుగుణంగా ఆర్అండ్‌బీ, నిర్మాణ సంస్థను మంత్రి ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న గతుకుల రోడ్డు మార్గంలో వాహనదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ఇటీవల అధికారులతో సమీక్ష నిర్వహించి మంత్రి.. వెంటనే బీటీ రోడ్డు పనులు చేపట్టాలని ఆదేశించారు. మంత్రి ఆదేశాల మేరకు ఉప్పల్ - వరంగల్ మార్గంలో అధికారులు ఇప్పటికే బీటీ రోడ్డు పనులు ప్రారంభించారు. ఉప్పల్ - వరంగల్ మార్గంలో ప్రయాణించే వారికి, మేడారం వెళ్లే భక్తులకు ఇబ్బందులు లేకుండా రోడ్డు నిర్మాణం చేస్తున్నామన్నారు. మొత్తం 5.5 కి.మీ గాను 1.5కి.మీ రోడ్డు నిర్మాణం పూర్తయిందన్నారు. మేడారం జాతర ప్రారంభమయ్యే నాటికి బీటీ రోడ్డు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని మంత్రి కోమటిరెడ్డి వెల్లడించారు. ఇచ్చిన మాట ప్రకారం, రాజకీయాలకు అతీతంగా 2026 దసరా నాటికి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఉప్పల్ - నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ ప్రారంభిస్తామని పునరుద్ఘాటించారు.

# అందరినీ ప్రేమించు.. అందరినీ సేవించు

(మొదటి పేజీ తరువాయి)

పుట్టపర్తి పవిత్ర భూమిలో ఏదో మహత్తు ఉంది. సత్యసాయి సంస్థలన్నీ ఇలాగే ప్రేమను పంచుతూ వర్ధిల్లాలని మోదీ అన్నారు. అంతకు ముందు సత్యసాయి జీవితం, బోధనలు, సేవల స్మారకార్థంగా రూపొందించిన రూ.100 నాణెం, 4 తపాలా బిళ్లలను ప్రధాని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, మంత్రి లోకేశ్, క్రికెట్ దిగ్గజం సచిన్ తెందూల్కర్,నటి ఐశ్వర్యారాయ్ తదితరులు పాల్గొన్నారు. పుట్టపర్తికి రావడం ఎంతో సంతోషంగా ఉందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ వ్యాఖ్యానించారు. సత్యసాయి జయంతి వేడుకల్లో పాల్గొనడం తన అదృష్టమని పేర్కొన్నారు. సత్యసాయి బాబా బోధనలు ఎంతోమందికి మార్గం చూపాయని కొనియాడారు.ప్రేమ, శాంతితో కూడిన వసుదైక కుటుంబ భావన సత్యసాయిదని తెలిపారు. విశ్వశాంతి, విశ్వసేవను బాబా మనకు చాటి చెప్పారని అన్నారు. మానవ జీవితంలో సేవ చాలా ముఖ్యమని సత్యసాయి చెప్పారని గుర్తుచేశారు. అందరినీ ప్రేమించాలి.. అందరికీ సేవ చేయాలి.. ఇదే బాబా నినాదమని వివరించారు. గుజరాత్ భూకంపం వచ్చినప్పుడు బాబా సేవాదళ్ సేవలందించిందని గుర్తుచేశారు. పేదలకు ఎప్పుడు ఆపద వచ్చినా.. బాబా సేవాదళ్ ఆదుకుంటుందని ప్రశంసించారు. తాగునీరు, వైద్యం, విద్య వంటి రంగాల్లో విశిష్ట సేవలందించారనిపేర్కొన్నారు.

# బాబా బోధనలు మార్గదర్శనం చేశాయి

(మొదటి పేజీ తరువాయి)

బాబా దగ్గర సమాధానాలు దొరికాయన్నారు.. పుట్టపర్తిలో నిర్వహించిన సత్యసాయి శత జయంత్యుత్సవాల్లో సచిన్ మాట్లాడారు. బాబా బోధనలు తనను మార్గదర్శనం చేశాయని.. బాబా ఆశీస్సులతో జీవితంలో ఎన్నో సాధించానని చెప్పుకొచ్చారు. ప్రజలను ఎప్పుడు జడ్జ్ చేయొద్దని వారిని అర్థం చేసుకోవాలని బాబా నాతో చెప్పారు. దీని వల్ల చాలా సమస్యలు తొలగిపోతాయన్నారని గుర్తు చేసుకున్నారు. 2011 వరల్డ్‌కప్ నాటి రోజులను సచిన్ గుర్తు చేసుకున్నారు. 2011 వరల్డ్‌కప్ ఆడుతున్నప్పుడు తాను ఎంతో భావోద్వేగంగా ఉండేవాడినన్నారు. ఈ మ్యాచ్ అడేటప్పుడు బెంగళూరులో ఉన్నామని.. ఆ సమయంలో సత్య సాయిబాబా తన ఫోన్ చేసినట్లు సచిన్ గుర్తు చేసుకున్నారు. తను ఓ పుస్తకం సైతం పంపినట్లు చెప్పారు. ఆ పుస్తకం తనకు సానుకూల దృక్పథాన్ని, స్ఫూర్తిని ఇచ్చిందని.. ఆ ఏడాదిలో ట్రోఫీ కూడా గెలుచుకున్నామన్నారు. అది నాకు గో÷-డలెన్ మూమెంట్ అని సచిన్ చెప్పాడు.

# ఎందరినో ప్రభావిత చేసిన సత్యసాయిబాబా

**ఆధ్యాత్మిక వెలుగునిచ్చిన అరుదైన శక్తి బాబా**

**శతజయంతి ఉత్సవాల్లో డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్**

**పుట్టపర్తి,నవంబర్19(పీసీడబ్ల్యూ న్యూస్):** ఎంతో మందిని ప్రభావితం చేసిన వ్యక్తి శ్రీ సత్యసాయిబాబా అని ఆంధ్రప్రదేశ్ డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ అన్నారు.. ప్రపంచానికి ఆధ్యాత్మికంగా వెలుగులిచ్చిన అరుదైన శక్తి శ్రీ సత్యసాయి బాబా అని పవన్ కళ్యాణ్ అన్నారు. పుట్టపర్తిలో జరుగుతున్న సత్యసాయి శతజయంతి వేడుకల్లో ఆయన ప్రసంగించారు. అనంతపురం లాంటి వెనుకబడిన ప్రాంతంలో సత్యసాయి జన్మించడం ఎంతో ప్రత్యేకమైన విషయం అన్నారు పవన్ కల్యాణ్.. విదేశాల్లో కూడా సత్యసాయి ప్రభావం అపారంగా ఉంది. ఎన్నో దేశాల్లో అనేక మంది భక్తులను చూసాను. ఆయన చూపిన మానవతా మార్గం ప్రపంచ వ్యాప్తంగా మార్పును తీసుకువచ్చింది అని అన్నారు. సత్యసాయి బాబా ప్రజల ప్రాథమిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని సామాన్యుడికి తాగునీరు అందించాలనే లక్ష్యంతో పని చేశారని పేర్కొన్నారు పవన్ కల్యాణ్.. జల్ జీవన్ మిషన్‌కు ముందుగానే ఆయనే ఆలోచించారు. నీటి కోసం ఎన్నో ఎడారులు తిరిగిన ప్రజలకు ఆశగా నిలిచారు. అలాంటి సేవా తత్పరత అరుదైనది అని పవన్ పేర్కొన్నారు.సచిన్ టెండూల్కర్, ఐఏఎస్‌లు, శాస్త్రవేత్తలు, ప్రపంచ నాయకులు సహా వేలాది మంది సత్యసాయి సేవా సిద్ధాంతం, ఆధ్యాత్మికత, మానవతా మార్గం ప్రభావంతో మారిపోయారని పవన్ చెప్పారు.సత్యసాయి బోధనలు కాలాతీతం. ప్రేమ, సేవ, దయ?ఇవి ఆయన సందేశం అని గుర్తు చేశారు పవన్ కల్యాణ్? ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సేవా కార్యక్రమాలు మరింత విస్తృతం చేస్తాం అని ప్రకటించారు.. ఇది కేవలం వేడుక కాదు.. ఒక మహానీయుని భావజాలాన్ని తరువాతి తరాలకు అందించే సంకల్పం‘ అని పవన్ కళ్యాణ్ అన్నారు. మన కంటే ఎక్కువగా శ్రీ సత్యసాయి బాబా గురించి విదేశాలకు తెలుసు అని చెప్పారు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్..

# శతజయంతికి ఆహ్వానం అదృష్టం

**పుట్టపర్తి,నవంబర్19(పీసీడబ్ల్యూ న్యూస్):** సత్యసాయి శతజయంతికి తనను ఆహ్వానించడం గౌరవంగా భావిస్తున్నానని నటి ఐశ్వర్య రాయ్ బచ్చన్ పేర్కొన్నారు.. సత్యసాయి బోధనలు ప్రపంచానికి మార్గదర్శనం చేశాయన్నారు.. సత్యసాయి ట్రస్ట్ ఎన్నో విద్యా సంస్థలు పెట్టి పేదలకు ఉచిత విద్య అందిస్తోందని కొనియాడారు. తాజాగా సత్యసాయి శతజయంతి ఉత్సవ కార్యక్రమంలో ఐశ్వర్యరాయ్ ప్రసంగించారు. ప్రజలకు సత్యసాయి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఆయన ఎప్పుడూ ఒక మాట చెప్పేవారు. ‘నిజమైన నాయకత్వం అంటే భగవంతుడికి, ప్రజలకు సేవ చేయడం‘ అని వివరించేవారని గుర్తు చేసుకున్నారు. సత్యసాయి ఛారిటీ చేస్తున్న సేవలను కొనియాడుతూ.. ఈ ఛారిటీ ద్వారా వేలాది మంది విద్యార్థులకు ఉచితంగా విద్య అందుతోందని తెలిపారు. సత్యసాయి ట్రాస్ట్ ద్వారా నెలకొన్న సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల్లో వందలాది మంది పేదలకు ఉచితంగా వైద్య సేవలు అందుతున్నాయన్నారు.

# పిఎం కిసాన్ నిధులు విడుదల చేసిన మోడీ

(మొదటి పేజీ తరువాయి)

దేశవ్యాప్తంగా తొమ్మిది కోట్ల మంది రైతుల ఖాతాల్లో రూ.18వేల కోట్లకు పైగా నిధులు జమకానున్నాయి.పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకం 2019 ఫిబ్రవరి 24న ప్రారంభమైంది. పీఎం కిసాన్ పథకం కింద దేశవ్యాప్తంగా కోట్లాది రైతు కుటుంబాలకు లబ్ధి చేకూరుతోంది. ఇప్పటి వరకు 20 విడతల్లో రూ.3.70 లక్షల కోట్లకు పైగా నేరుగా వారి ఖాతాల్లో జమ చేశారు. భూమి వివరాలు ఖఓ-ఐఎ÷ూంఔ పోర్టల్‌లో నమోదై ఉండి, బ్యాంకు ఖాతా ఆధార్‌తో లింక్ అయి ఉన్న రైతులకు పథకం ప్రయోజనాలు అందుతున్నాయి.

# ఐ బొమ్మ రవికి పోలీస్ కస్టడీ

(మొదటి పేజీ తరువాయి)

కస్టడీకి అనుమతిస్తూ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. రేపటి నుంచి ఐబొమ్మ రవిని కస్టడీలోకి తీసుకుని పోలీసులు ప్రశ్నించనున్నారు. పైరసీ మాఫియాకు సంబంధించిన వివరాలు రాబట్టే పనిలో పోలీసులు ఉన్నారు.వారం రోజుల పాటు ఇమంది రవిని కస్టడీకి ఇవ్వాలని నాంపల్లి కోర్టులో సైబర్ క్రైమ్ పోలీసులు పిటిషన్ దాఖలు చేశారు. ఇరు పక్షాల వాదనలు విన్న జడ్జి.. రవిని ఐదు రోజుల పాటు పోలీసు కస్టడీకి అనుమతించారు. కస్టడీ విచారణలో మరిన్ని కీలక అంశాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికే ఈ కేసుపై ఈడీ దృష్టి సారించింది. తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన పైరసీ మూవీ రాకెట్ ఐబొమ్మ కీలక సూత్రధారి రవిని సైబర్ క్రైమ్ పోలీసులు గత శనివారం కూకట్‌పల్లిలో అరెస్టు చేశారు. ఓటీటీ వేదికల్లోని కంటెంట్ సహా కొత్తగా రిలీజ్ అయిన సినిమాలు పైరసీ చేస్తూ సినీ పరిశ్రమకు తీవ్ర నష్టం కలిగించాడు. గత ఏడేళ్లుగా ఐ బొమ్మ, బప్పం, ఐవిన్, ఐరాధ టీవీ పేర్లతో వెబ్‌సైట్‌లు నిర్వహించాడు.

# కాకతీయ ప్రభుత్వ అటానమస్ కళాశాలలో ఇంగ్లీష్ ఫొనెటిక్స్లో ఫౌండేషన్ స్కిల్స్లో సర్టిఫికేట్ కోర్సు విజయవంతం






**హనుమకొండ,నవంబర్19(పీసీడబ్ల్యూ న్యూస్):** ఇంగ్లీష్ ఫొనెటిక్స్లో ఫౌండేషన్ స్కిల్స్లో సర్టిఫికేట్ కోర్సు విజయవంతంగా ముగిసింది. కాకతీయ ప్రభుత్వ అటానమస్ కళాశాల, హనుమకొండలో ఇంగ్లీష్ విభాగం ఇంగ్లీష్ ఫొనెటిక్స్లో ఫౌండేషన్ స్కిల్స్లో 30 గంటల సర్టిఫికేట్ కోర్సును నిర్వహించింది, దీనిని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. శ్రీనివాస్ 27 అక్టోబర్ 2025న ప్రారంభించారు. ఇంగ్లీష్ ఫొనెటిక్స్లో అవసరమైన నైపుణ్యాలను విద్యార్థులతో సన్నద్ధం చేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ముగ్గురు రిసోర్స్ పర్సన్లుఎన్. రమేష్ చంద్ర శ్రీకాంత్, డాక్టర్ పి. దినకర్ మరియు డాక్టర్ బి. శ్రీనివాస్ నిర్వహించారు. ఇంగ్లీష్ స్పీచ్ శబ్దాలను గుర్తించడం మరియు వర్గీకరించడం, ట్రాన్స్క్రిప్షన్ కోసం ఇంటర్నేషనల్ ఫొనెటిక్ ఆల్ఫాబెట్ (IPA)ని ఉపయోగించడం, ఒత్తిడి మరియు స్వర నమూనాలను వర్తింపజేయడం మరియు ఎక్కువ పట్టు మరియు ఖచ్చితత్వం కోసం ఉచ్చారణను మెరుగుపరచడంలో పాల్గొనేవారికి శిక్షణ ఇవ్వబడింది.ముగింపు సెషన్లో, ప్రొఫెసర్ జి. శ్రీనివాస్ పాల్గొనేవారిని ఉద్దేశించి ప్రసంగించారు మరియు కోర్సు పూర్తి సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఫొనెటిక్ నైపుణ్యాలను నేర్చుకోవడంలో విద్యార్థుల ఉత్సాహాన్ని ఆయన ప్రశంసించారు మరియు స్పోకెన్ ఇంగ్లీషులో ఖచ్చితత్వం మరియు పట్టు యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. విద్యార్థులు ఈ కార్యక్రమం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు, వారి మాట్లాడే మరియు ఉచ్చారణ నైపుణ్యాలను పెంపొందించడంలో దీని పాత్రను హైలైట్ చేశారు.కోర్సు సమన్వయకర్త, ఎన్.ఆర్. సిహెచ్. శ్రీకాంత్, కోర్సును విజయవంతంగా నిర్వహించడంలో నిరంతర సహకారం అందించినందుకు ప్రిన్సిపాల్, వైస్-ప్రిన్సిపాల్ రజనీలత, డాక్టర్ బి. రాజశేఖర్ (హెడ్, బిజినెస్ , కామర్స్ మేనేజ్మెంట్), డాక్టర్ ఎ. శ్రీనాథ్ (హెడ్ ,ఐక్యూఏసి కోఆర్డినేటర్) మరియు ఇంగ్లీష్ డిపార్ట్మెంట్ అధ్యాపక సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ జయంతి వేడుకలు



**చిట్యాల నవంబర్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి మధు వంశీకృష్ణ మాట్లాడుతూ పేదల అభ్యుదయం, దేశ సమగ్రత కోసం పాటుపడిన ఉక్కు మహిళ మాజీ ప్రధాని, భారతరత్న ఇందిరాగాంధీ అని అన్నారు. దేశసేవకై తన జీవితాన్నే అంకితం చేసిన ఉక్కు మహిళ దేశ ప్రథమ మహిళా ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరా గాంధీ అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చిలుకల రాయకోమురు దొడ్డి కిష్టయ్య మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య. మండల నాయకులు గుమ్మడి సత్యనారాయణ, అరెపెల్లి మల్లయ్య, అరెపల్లి నర్సింహారాములు, ఆకుల రవీందర్, శనిగరపు మొగిలి యూత్ నాయకులు అల్లం రాజు.ఏకు కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంత ప్రజలకు బ్యాంకింగ్ సేవలను అందించాలి

- బ్యాంకర్లు, అధికారులు సమన్వయంతో పనిచేసి జిల్లా లక్ష్యాలను సాధించాలి
- జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్



**మహబూబాబాద్ జిల్లా నవంబర్ 19(పి.సి.డబ్ల్యూ న్యూస్):** బ్యాంకర్లు జిల్లా అధికారులు సమన్వయంతో కలిసి పనిచేసి జిల్లా లక్ష్యాలను సాధించాలని,రుణాల పంపిణీలో నిర్దేశిత పూర్తి స్థాయిలో పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలని, కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ సూచించారు. పంట, హార్టికల్చర్, సెరికల్చర్, ముద్ర, ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్, పీఎంఈజీపి, స్వయం సహాయక బృందాల లింకేజ్, పీఎం స్వనిది, తదితర రుణాలు పంపిణీకి అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు,కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో బుధవారం జిల్లా స్థాయి బ్యాంకర్ల సంప్రదింపుల కమిటీ త్రైమాసిక సమావేశం జరిగింది, జిల్లా లక్ష్యాలు, సాధించిన ప్రగతి, వచ్చే రానున్న సీజన్ లో రైతాంగానికి అందించాల్సిన పంట రుణాలు తదితర అంశాలపై ఆయా బ్యాంకుల వారీగా కలెక్టర్ సమీక్షించారు. జిల్లాలో ఇప్పటివరకు క్రాఫ్ లోన్స్ 43,91 శాతం, అగ్రికల్చర్ టర్మ్ లోన్స్ 57.96,శాతం, స్వయం సహాయక సంఘాల రుణాలు 47.99 శాతం లక్ష్యాలను పీఎం స్వనిది 99.53 శాతం పూర్తి చేశారన్నారు,పూర్తి స్థాయిలో పంట రుణాల లక్ష్యాన్ని సాధించేందుకు బ్యాంకర్లు చొరవ చూపాలని, రుణ పంపిణీ లక్ష్యాన్ని అధిగమించాలని అన్నారు. ఆయా రంగాల్లో పలు బ్యాంకులు లక్ష్యానికి అనుగుణంగా రుణాలు అందిస్తుండగా, మరికొన్ని బ్యాంకులు వెనుకంజలో ఉండిపోతున్నాయని అన్నారు. క్రమం తప్పకుండా సమీక్ష జరుపుతూ, వంద శాతం లక్ష్యాల సాధనకు కృషి చేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు బ్యాంకింగ్ సేవలను సమర్థవంతంగా అందించాలని అన్నారు. వ్యవసాయ శాఖతో పాటు ఇతర పశు సంవర్ధక, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ తదితర శాఖలతో సమన్వయము చేసుకుని ప్రభుత్వ పథకాల కింద ఎంపికైన లబ్దిదారులకు సకాలంలో రుణాలు అందించి స్వయం ఉపాధికి చేయూతనివ్వాలన్నారు, రుణాలు తీసుకున్న వారు యూనిట్లు స్థాపించారా లేదా అన్నది నిశితంగా పరిశీలించాలని సంబంధిత అధికారులకు సూచించారు. స్వయం సహాయక సంఘాలకు పూర్తి స్థాయిలో లింకేజీ రుణాలు పంపిణీ చేయాలని,సబ్సిడీ రుణాల పంపిణీలో జాప్యం చేయవద్దని సూచించారు.వీధి వ్యాపారులకు విరివిగా ముద్ర రుణాలతో పాటు స్టాండ్ అప్ ఇండియా కింద రుణాలు అందించాలన్నారు.కూరగాయలు పంటల (హార్టికల్చర్) విభాగం కు చెందిన రుణాలను త్వరగా రైతులకు అందించేందుకు క్షేత్రస్థాయిలో ప్రణాళికా ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు,ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, ఆర్బీఐ ఎల్.డీ.ఓ డిబోజిత్ బారువ,డీఆర్డీఓ మధుసూదన రాజు, లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజర్ కె .యాదగిరి,నాబార్డు ఏజీఎం చైతన్య రవి,డిఏఓ విజయనిర్మల, డివిహెచ్ఓ డాక్టర్ కిరణ్ కుమార్, డిహెచ్ఓ జి.మరియాన్న, మెప్మా పీడీ విజయ, ట్రైబల్ వెల్ఫేర్ దేశి రామ్ నాయక్, జిల్లా పరిశ్రమల కేంద్రం మేనేజర్ శ్రీమన్నారాయణ రెడ్డి, యుబీఐ డీజీఎం కమలాకర్, డిసీసీబి బి.కృష్ణమోహన్, సిఎఫ్ఎల్ కౌన్సిలర్స్ షరీఫ్, వేణు,వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, బ్యాంకర్లు పాల్గొన్నారు.

# ఒంటరి వాళ్ళమని బాధపడొద్దు

- హనుమకొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తి భరోసా
- స్వయంకృషి మహిళా సొసైటీ ఆధ్వర్యంలోని వృద్ధాశ్రమంలో న్యాయ విజ్ఞాన సదస్సు
- వృద్ధుల మరియు తల్లిదండ్రుల సంక్షేమం చట్టము,2007 పై అవగాహన





**వరంగల్, హనుమకొండ న్యాయభాగం నవంబర్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** వృద్ధుల మరియు తల్లిదండ్రుల సంక్షేమ చట్టం, 2007 వారోత్సవాలలో భాగంగా ఈ రోజు స్వయంకృషి మహిళా సొసైటీ ఆధ్వర్యంలో నడుస్తున్న వృద్ధాశ్రమంలో న్యాయ విజ్ఞాన సదస్సు జరిగినది. ఈ కార్యక్రంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి-మరియు చైర్మన్ అయిన డా, కే. పట్టాభి రామారావు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, హనుమకొండ మాట్లాడుతూ వృద్ధాశ్రమంలో ఉంటున్న వృద్ధులకు అవసరమైన లీగల్ సర్వీసెస్ అందిస్తామని, పిల్లలు వదిలేసినంత మాత్రాన ఒంటరితనంగా ఉండొద్దని, వీరికి సమాజం అండగా ఉంటుందని తెలిపారు. ఆధార్ కార్డు లేనివారికి, ఇప్పించే ప్రయత్నం చేస్తామని తెలిపారు. సమస్యలు ఏవైనా ఉంటే జిల్లా న్యాయ సేవాధికార సంస్థని సంప్రదించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో వృద్దులకు పండ్ల పంపిణి చేపట్టారు. ఈ కార్యక్రమంలో శ్రీ జి. రామలింగం, ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ న్యాయమూర్తి-మరియు-కార్యదర్శి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ -హనుమకొండ, సంస్థ ప్రతినిధి అనిత రెడ్డి, కాకతీయ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబెర్బీ వృద్ధాశ్రమం చైర్మన్, సభ్యులు పాల్గొన్నారు.

# యువకులు రాజకీయంగా ముందుకు రావాలి

- నర్సంపేట నియోజకవర్గంలో 172 గ్రామాల సర్పంచ్ అభ్యర్థులుగా యువకులే ప్రాధాన్యత: డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి






**నర్సంపేట నవంబర్ 19(పీసీడబ్ల్యూ న్యూస్):** నర్సంపేట నియోజకవర్గంలో 172 గ్రామ పంచాయితీలలో సర్పంచ్ అభ్యర్థులుగా యువకులకే ఎక్కువ అవకాశాలు కల్పిస్తాం - రాణా ప్రతాప్ రెడ్డి , హంటర్ రోడ్ సత్యం కన్వెన్షన్ హాల్ లో బీజేవైఎం కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం బీజేవైఎం వరంగల్ జిల్లా అధ్యక్షులు ఎర్రగొల్ల భరత్ వీర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిలుగా భారతీయ జనతా యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కుండే గణేష్, మాజీ శాసనసభ్యులు మార్తనేని ధర్మారావు, బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ , బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డా గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ,హన్మకొండ జిల్లా కార్పొరేటర్ అభినవ భాస్కర్ పాల్గొన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ. యువకులే దేశానికి వెన్నుముక, యువకులు రాజకీయంగా ముందుకు రావాలి,ప్రజా సమస్యలపై పోరాటం చేస్తేనే ప్రజా ప్రజా ప్రతినిధులు అవుతారన్నారు. నర్సంపేట నియోజకవర్గంలో ఎక్కువ అవకాశాలు యువకులకు కల్పించి వారిని ప్రజాప్రతినిధులను చేస్తానని అన్నారు.ప్రజాప్రతినిధుల ద్వారా గ్రామాల అభివృద్ధి సాధ్యమని అన్నారు,రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఒక్కరు అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళల ఉన్నతి..తెలంగాణ ప్రగతి ఆడబిడ్డలకు సారెగా.. ఇందిరమ్మ చీర

- రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి





**హన్మకొండ, నవంబర్ 19(పి.సి.డబ్ల్యూ న్యూస్):** ఇందిరమ్మ చీరల పంపిణి కార్యక్రమం పైన సచివాలయం నుండి బుధవారం అన్ని జిల్లాల కలెక్టర్లు, మహిళా సమాఖ్య సభ్యులతో ప్రారంభమైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా..ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, వాకాటి శ్రీహరి, సిఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా.. వీడియో కాన్ఫరెన్స్ లో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా కోటి మంది మహిళలకు కోటి ఇందిరమ్మ చీరల పంపిణీని ప్రారంభించుకున్నా మన్నరు ఆడబిడ్డలకు సారె, చీర పెట్టడం తెలంగాణ సంప్రదాయం ఇందులో భాగంగా ఆడబిడ్డలకు ఇందిరమ్మ చీరలను పంచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియకు సంబంధించి ప్రతీ నియోజక వర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించాలన్నారు నియోజకవర్గా ల్లోని అన్ని మండల కేంద్రాల్లో విడతల వారీగా ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరల పంపిణీ చేపట్టాలన్నారు ఒక పండగ వాతావరణంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టాలన్నారు మహిళల ఉన్నతి- తెలంగాణ ప్రగతి కార్యక్రమం పేరుతో ఇందిరమ్మ చీరల పంపిణీ చేపట్టండన్నారు మహిళల కు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పించడమే కాదు.. వాటికి మహిళలను యజమానులను చేశామన్నారు స్కూల్స్ లో యూనిఫారం కుట్టే కుట్టుపని బాధ్యత మహిళా సంఘాలకే అప్పగించామన్నారుఇందిరమ్మ క్యాంటీన్లు, శిల్పారామంలో 3 ఎకరాల్లో ఇందిరా మహిళా శక్తి బజార్ ఏర్పాటు చేశాం ఆన్ లైన్ మార్కెట్ కోసం అమెజాన్ తో సంప్రదింపులు చేస్తున్నాం జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మహిళలు తయారు చేసిన ఉత్పత్తులకు గుర్తింపు తెచ్చే ప్రయత్నం చేస్తున్నామన్నారు కోటి మంది మహిళలలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళు తోందన్నారు. పూర్తి వివరాలతో ప్రతీ మహిళకు ఇందిరమ్మ చీరలు అందేలా అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలన్నారు గ్రామీణ ప్రాంతాల్లో ఇవాల్టి నుంచి డిసెంబర్ 9 వరకు ఇందిరమ్మ చీరల పంపిణీ ఉంటుందన్నారు మార్చి 1 నుంచి 8 వరకు పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ చీరల పంపిణీ ఉంటుందన్నారు కోటి మంది మహిళలకు కోటి చీరలు పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు మంత్రి సీతక్క మాట్లాడుతూ ఇందిరా గాంధీ మహిళా శక్తి కి నిదర్శనమని తెలిపారు. ఇందిరమ్మ పేరుతో రాష్ట్రం లోని మహిళలకు ఉచితంగా చీరల పంపిణీ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం చేపట్టారని పేర్కొన్నారు. మహిళా సమాఖ్యలను రాష్ట్ర ప్రభుత్వం బలోపేతం చేసేందుకు కృషి చేస్తోందన్నారు. ఆకాశమే హద్దుగా మహిళలు ఎదగడానికి మహిళలకు ఆకాశం రంగును సూచించే విధంగా నీలం రంగు చీరల పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, జి డబ్ల్యు ఎం సి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, డీఆర్డీవో మేన శ్రీను, మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ జోనా, డీపీవో లక్ష్మి రమాకాంత్, ఇతర అధికారులతో పాటు జిల్లా, మండల మహిళా సమాఖ్యల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎంపీ రఘురాంరెడ్డి చేతుల మీదుగా సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

### - ఉభయ జిల్లాల్లో 125 మందికి రూ. 40లక్షలు చెక్కుల పంపిణీ



**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటళ్లలో అత్యవసర వైద్య చికిత్స పొందిన పేదలను ఆర్థికంగా ఆదుకునేందుకు.. తన సిఫారసుతో మంజూరైన 125 సిఎంఆర్ఎఫ్ చెక్కులను ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి బుధవారం నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల క్యాంప్ కార్యాలయంలో పంపిణీ చేశారు. తద్వార ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల లబ్ధిదారులకు రూ.40లక్షల మేరకు లబ్ధి చేకూరింది. ఈ సందర్భంగా ఎంపీ రఘురాంరెడ్డి మాట్లాడుతూ.. పేదల ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం భరోసాగా నిలుస్తోందని అన్నారు. అత్యవసర వైద్య చికిత్సల కోసం ఇప్పటికే అనేకమందికి ఎల్ ఓ సి లు మంజూరు చేసామని పేర్కొన్నారు. అర్హులైన పేదలందరికీ.. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి లబ్ది కలిగేలా కృషి చేస్తానని అభయమిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు మానుకొండ రాధాకిషోర్, మద్ది మల్లారెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, టీపీసీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, ఇమామ్ భాయ్, పలువురు కార్పొరేటర్లు, ప్రజా సంఘాల బాధ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థికి పర్యావరణంపై అవగాహన కల్పించాలి

### భవిష్యత్ తరాలకు కలుషితంలేని ప్రకృతిని అందిద్దాం

### కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ చైర్మన్ లక్ష్మారెడ్డి





**సత్తుపల్లి, నవంబర్19 (పిసిడబ్ల్యూ న్యూస్) :** పట్టణంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం డిపార్ట్మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్, కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్, నాబార్డ్ సంయుక్తంగా నిర్వహిస్తున్న యంగ్ ఎర్త్ లీడర్స్ ప్రోగ్రాంలో భాగంగా మెడిసన్ గార్డెన్,కిచెన్ గార్డెన్, వాటర్ హార్వెస్టింగ్ పిట్, కంపోస్ట్ పిట్,జనరల్ ప్లాంటేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆడిషినల్ డైరెక్టర్ శ్రీనివాస చారి,ఏ యం ఓ ప్రభాకర్ రెడ్డి, కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ చైర్మన్ లక్ష్మారెడ్డి,యంగ్ ఎర్త్ లీడర్స్ రాష్ట్ర కో. ఆర్డినేటర్ యానాల వెంకట్ రెడ్డి,సత్తుపల్లి మండల విద్యాధికారి ఎన్. రాజేశ్వర రావు, మున్సిపల్ కమిషనర్ కే నరసింహాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి పర్యావరణ పై అవగాహన కల్పించి భవిష్యత్తుతరాలకు కలుషితం లేని ప్రకృతిని అందిద్దామని అన్నారు. మా తరం వారు కలుషితం లేని ప్రకృతిని చూశాం కానీ ఈ రోజుల్లో భూమి నీరు గాలి చివరికి మనం తినే ఆహారం కూడా కలుషితమై ప్రజల ప్రాణాలు తీసేస్తున్నాయని అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులు అన్నారు, పెద్దలు మంచి ప్రకృతిని భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత మీపై ఉందని మీ పాఠశాలలో ప్రతిఒక్కరి పుట్టినరోజు సందర్భంగా ఒక మొక్క నాటి మళ్లీ సంవత్సరం తర్వాత మీ పుట్టినరోజుకి మళ్లీ మొక్క యొక్క పుట్టినరోజు చేసి సమాజానికి ఆదర్శంగా నిలవాలని కోరారు. ప్రతి రక్ష బంధన్ రోజు వృక్షాబంధన్ చేసి మీ కుటుంబంలో ఒకరిగా గుర్తించాలని అన్నారు. మెడిసన్ గార్డెన్, కిచెన్ గార్డెన్, వాటర్ హార్వెస్టింగ్ పిట్, కంపోస్ట్ పిట్, జనరల్ ప్లాంటేషన్ ల ఉపయోగాలు పిల్లలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పుడమి సంపాధకులు రమేష్ రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్. నాగేశ్వరరావు, మెంటార్ టీచర్ శ్రీదేవి,ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు ఎర్త్ లీడర్స్ సిజీ ఆర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీరాజ్ పనులు వేగవంతం చేయాలి: ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి మానకొండూర్...





**తిమ్మాపూర్,నవంబర్19(పీసీడబ్ల్యూ న్యూస్):** నియోజకవర్గంలో 30 కోట్ల రూపాయలతో చేపట్టిన పంచాయతీరాజ్ పనులను పూర్తి చేసేందుకు సత్వరమే చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అధికారులను ఆదేశించారు. బుధవారం ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్ లో పంచాయతీరాజ్ పనుల ప్రగతి గురించి ఆ శాఖ అధికారులను ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. నిర్మాణంలో ఉన్న పనుల్లో అధికారులు అలసత్వం ప్రదర్శించడంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఆయా పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. నిర్దేశిత గడువులోగా నిర్మాణాలు పూర్తి చేయాలని ఆయన కోరారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించేలా చూడాలన్నారు. ఎప్పటికప్పుడు పనులను పర్యవేక్షించాలన్నారు.ఈ సమావేశంలో పంచాయతీరాజ్ జిల్లా పర్యవేక్షక ఇంజినీర్ టీఎ చక్రవర్తి, కార్యనిర్వాహక ఇంజినీర్ ఎంఎ రహమాన్, వై.సుదర్శన్ రెడ్డి, డెప్యూటీ ఈఈ కె.రవిప్రసాద్, వెంకటాచార్యులు, ఏఈలు ఎ.సురేందర్ రెడ్డి, ప్రవీణ్, కె.వెంకన్న, సింధుజ, కె.తిరుపతిరెడ్డి, ఏపీవో జి.మల్లేశం తదితరులు పాల్గొన్నారు. **పరామర్శలు** ఇటీవల హఠాన్మరణం పొందిన ఎన్టీఆర్ వీరాభిమాని, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు కళ్యాడపు ఆగయ్య కుటుంబాన్ని బుధవారం మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆగయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.హఠాన్మరణంపై విచారం వ్యక్తం చేస్తూ ఆతని కుటుంబ సభ్యులను ఓదార్చారు. పరామర్శించిన వారిలో ఐటీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, విజయవాడ కనదుర్గ దేవస్థాం డైరెక్టర్ తాళికోట హరికృష్ణ, టీడీపీ టీడీపీ నాయకులు సందెబోయిన రాజేశం, ఎర్రవెల్లి రవీందర్, ఎర్రవెల్లి వినీత్ తదితరులు ఉన్నారు.అనంతరం ఫార్వర్డ్ బ్లాక్ అధ్యక్షుడు బండు సురేందర్ రెడ్డి కుటుంబాన్ని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పరామర్శించారు. హౌసింగ్ బోర్డులోని ఆయన ఇంటికి వెళ్లి సురేందర్ రెడ్డికి నివాళులర్పించారు.

## భారత రాజ్యాంగం దినోత్సవ పురస్కరించుకొని విద్యార్థులకు వివిధ అంశాలపై పోటీలు



**చిట్యాల నవంబర్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** (చిట్యాల ,మొగుళ్ల పెల్లి, టేకుమట్ల ) మూడు మండలాల స్థాయి ప్రతిభా పాటవా పోటీలు నిర్వహించడం జరుగుతుందని AYS రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య , కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డికిష్టయ్య,AYS మండల అధ్యక్షుడు జన్నె యుగంధర్ లు తెలిపారు. ఈ యొక్క ప్రతిభ పాటల పోటీలు ఈనెల 24 -11-25 న జడ్పీహెచ్ఎస్ చిట్యాల లో ఉదయం 10.30 గంటల నుండి నిర్వహించడం జరుగుతుందని అన్నారు . ఆసక్తిగల విద్యార్థిని విద్యార్థులు 10 గంటలకు ఆ యొక్క పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని ,విద్యార్థులు 8 9 10 తరగతుల విద్యార్థులకు మాత్రమే ప్రధానోపాధ్యాయులు ధ్రువీకరించిన పేర్ల జాబితాను" తీసుకువచ్చి పేర్లు నమోదు చేసుకోగలరని అన్నారుఈ ప్రతిభ పాటవా పోటీలలో పాల్గొను విద్యార్థిని విద్యార్థులకు ఎలాంటి రుసుము లేక ఉచితంగా నిర్వహించే ప్రతిభ పాట పోటీలలో విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు . 12 గంటలకు వ్యాసరచన అంశము అంబేద్కర్ సాధించిన విజయాలు పై ఉండును . మధ్యాహ్నం 2 గంటల నుండి 4 గంటల వరకు పాటలు దేశభక్తి గేయాలు అలాగే ఉపన్యాస పోటీ అంశము భారత రాజ్యాంగం ఆవశ్యకత పై ఉండునని వారు తెలిపారు విజేతలకు బహుమతులు భారత రాజ్యాంగ దినోత్సవం ఈనెల 26 బుధవారం సభలో ఇవ్వబడుననీ అన్నారు. ఈ సమావేశంలో అంబేద్కర్ యువజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి పుల్ల ప్రతాప్. మండల. ప్రచార కార్యదర్శి కాట్కూరి రాజు.మండల సీనియర్ నాయకులు గురుకుల కిరణ్. గడ్డం సదానందం.తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థుల ఫీజు రీయంబర్స్ మెంట్, స్కాలర్షిప్‌ల విడుదల కోసం ప్రభుత్వానికి నివేదిస్తాం

- మైనారిటీల సమస్యల పరిష్కారానికి కమిషన్ కృషి చేస్తోంది
- రాష్ట్ర మైనారిటీ కమిషన్ చైర్మన్ తారిఖ్ అన్సారీ







**కరీంనగర్ టౌన్ నవంబర్ 19(పిసిడబ్ల్యూ న్యూస్):** నగరంలో మైనార్టీ కమిషన్ చైర్మన్ తారిఖ్ అన్సారీ బుధవారం పర్యటించారు. నగరం చంద్ర సామాజిక కార్యకర్త సాజిద్ ఖాన్ నివాసంలో సీనియర్ సిటిజన్స్ తో ఇష్టాగోష్టిగా ముచ్చటించారు. తెలంగాణ రాష్ట్రంలో మైనార్టీలు ఎదుర్కొంటున్న సమస్యలకు మైనార్టీ కమిషన్ వెన్నుదన్నుగా నిలుస్తుందన్నారు. రాష్ట్రంలో మైనారిటీల హక్కులను కాపాడటమే ధ్యేయంగా మైనారిటీ కమిషన్ అహర్నిశలు పాటుపడుతుందన్నారు. మైనారిటీలు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలను ప్రభుత్వం దృష్టికి కమిషన్ ద్వారా తీసుకువెళ్తామన్నారు. ప్రస్తుతం ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థుల స్కాలర్షిప్ సమస్యలతో పాటు, 1200 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ నిధులను విడుదల చేసేలా ప్రభుత్వానికి నివేదిస్తానని చెప్పారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో ఏర్పడుతున్నటువంటి ఆంతరాలను పరిశీలించి, ప్రజలకు వేగంగా సులువుగా సంక్షేమ పథకాలు చేరేట్లు ప్రభుత్వం దృష్టికి కమిషన్ ద్వారా తీసుకు వెళ్తామని స్పష్టం చేశారు. ఈసందర్భంగా మైనారిటీ కమిషన్ చైర్మన్ తారీఖ్ అన్సారీకి, సోషల్ యాక్టివిస్ట్ సాజిద్ ఖాన్ ఆత్మీయంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో సీనియర్ సిటీజన్స్ అధ్యక్షుడు నసీముద్దీన్, సర్వరోద్దీన్, ఖాజా జమాలొద్దిన్, బీఆర్ఎస్ నాయకులు నయిమ్, ఇమ్రాన్, బషీర్ ఖాన్, మహమూద్ ఖాన్, సాబీర్ ఖాన్, మాజీ కార్పొరేటర్ అఖీల్ ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలి...

- ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి పిలుపు...





**మనకొండూరు,నవంబర్19(పీసీడబ్ల్యూ న్యూస్):** గ్రామాభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపునిచ్చారు. బుధవారం మానకొండూర్ మండలం శంషాబాద్ లో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాలు ప్రగతి సాధిస్తాయన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా చేపట్టే అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలు పాలుపంచుకోవాలన్నారు. అభివృద్ధి పనులపై ప్రజలు దృష్టి సారించినప్పుడే పనుల్లో నాణ్యతను పెరుగుతుందన్నారు. పంచాయతీ ఆధ్వర్యంలో చేపట్టే పనులపై ప్రజలు నిరాసక్తత చూపకూడదని ఆయన సూచించారు. సొంత భవనాలు లేని పంచాయతీలకు, అలాగే నూతన పంచాయతీలకు భవన నిర్మాణాలకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తున్నదని ఆయన చెప్పారు. అన్నివర్గాల ప్రజల అభివృద్ధి, సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తున్నదని, ఇచ్చిన హామీలను అమలు పరుస్తున్నదని ఆయన పేర్కొన్నారు. **భూమిపూజలు** మానకొండూర్ మండలం వన్నారం,గట్టుదుద్దెనపల్లి గ్రామాల్లో పంచాయతీ భవన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమాల్లో మానకొండూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి వరలక్ష్మి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి, పార్టీ నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, రామిడి శ్రీనివాస్ రెడ్డి,ద్యావ శ్రీనివాస్ రెడ్డి, కొండ్ర సురేష్, మడుపు ప్రేమ్ కుమార్, పెంచాల రాజయ్య, ఆకుల నర్సింగరావు, కనుకం కుమార్, నీరడి మొగిలి, పెంచాల రంగయ్య, నాగపురి తిరుమల, కనకం సమ్మయ్య, బాకారపు సమ్మయ్య, బాకారపు రమేశ్, చెలిగంటి ఓదెలు, తాళ్లపల్లి శ్రీకాంత్, తాళ్లపల్లి కొమురయ్య, బనుక తిరుపతి, బాకారపు సంపత్, కనకం లచ్చయ్య, ఆనంద్, కవిత, ప్రసూన,పోలాడి రామారావు, గొల్లెన కొమురయ్య,తమిశెట్టి రాజేశ్, సాయిరి దేవయ్య, దుడ్డెల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## దేశాభివృద్ధిలో ఇందిరమ్మ సేవలు చిరస్మరణీయం

### ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి

### క్యాంప్ కార్యాలయంలో ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

### పాలేరు, మధిర నియోజకవర్గ ఆటో డ్రైవర్లకు ఖాకీ చొక్కాల పంపిణీ

### కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో వేడుకలకు ఎంపీ హాజరు, పాత మున్సిపల్ కార్యాలయం వద్ద ఇందిరమ్మ విగ్రహానికి ఘన నివాళులు

### పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ బాలసాని, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి స్వర్ణ కుమారి, మాజీ ఏఎంసీ చైర్మన్లు మానుకొండ, మద్ది, కాంగ్రెస్ రాష్ట్ర నేత బొర్రా రాజా, జిల్లా నేత కొప్పుల చంద్రశేఖర్ తదితరులు



**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్) :** మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ దేశాభివృద్ధికి చేసిన సేవలు మరువలేనివని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి అన్నారు. ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకుని బుధవారం ఖమ్మంలోని గట్టయ్య సెంటర్ లో గల క్యాంపు కార్యాలయంలో ఇందిరాగాంధీ చిత్రపటానికి.. మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మద్దినేని స్వర్ణకుమారి, మాజీ మార్కెట్ చైర్మన్లు మానుకొండ రాధా కిషోర్, మద్ది మల్లారెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు బొర్రా రాజశేఖర్, జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ లతో కలిసి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అంతకుముందు కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో వేడుకలకు హాజరయ్యారు. నగరంలోని పాత మున్సిపల్ కార్యాలయం వద్ద గల ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా.. క్యాంపు కార్యాలయంలో జరిగిన వేడుకల్లో ఎంపీ రఘురాంరెడ్డి మాట్లాడుతూ.. తొలి మహిళా ప్రధానిగా ఎంతో ధైర్య సాహసాలతో పరిపాలన అందించారని, బ్యాంకుల జాతీయకరణ, పేదలకు ఇందిరమ్మ పక్కా ఇళ్లు మంజూరు చేశారని తెలిపారు. ఇందిరమ్మ ఆశయాల స్ఫూర్తితో.. తెలంగాణలో కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పాలన అందిస్తోందని తెలిపారు. మహిళా సాధికారతకు అధిక ప్రాధాన్యం ఇస్తుందని వివరించారు. **ఖమ్మం, మధిర నియోజకవర్గాల ఆటో డ్రైవర్లకు ఖాకీ చొక్కాల పంపిణీ** ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకొని ఖమ్మంలోని క్యాంపు కార్యాలయంలో మధిర, ఖమ్మం నియోజకవర్గాల పరిధిలోని ఆటో డ్రైవర్లకు ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి ఖాకీ చొక్కాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో మాజీ కార్పొరేటర్లు దీపక్ చౌదరి, వడ్డే బోయిన నరసింహారావు, టీపీసి సభ్యులు ఉమ్మినేని కృష్ణ, ఇమామ్ భాయ్, మచ్చా రామారావు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు బెల్లం శ్రీను, మాజీ ఎంపీపీ బోడా మంగీలాల్, అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు లింగాల రవికుమార్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యడ్లపల్లి సంతోష్, రాష్ట్ర ఓబీసీ సెల్ వైస్ చైర్ పర్సన్ హారికా నాయుడు, నాయకులు మద్ది వీరారెడ్డి, కిరణ్, కాంపాటి వెంకన్న, శ్రీ కళా రెడ్డి, మాజీద్ భాయ్, ఉమర్, గౌస్, కేకేసి జిల్లా అధ్యక్షులు సిహెచ్. విప్లవ కుమార్,పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# హిందుత్వమే నా శ్వాస...

- బండి సంజయ్ నోటి నుండి హిందుత్వం ఆగిపోతే నా శ్వాస ఆగిపోయినట్లే.
- హిందుత్వంతోనే తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తీసుకొచ్చే వాతావరణం తీసుకొస్తాం.
- జీహెచ్ఎంసీలో హిందుత్వంవల్లే 4 నుండి 48 సీట్లు గెలిచాం.
- ముస్లిం, క్రిస్టియన్ అనే తేడా లేకుండా మోదీ ప్రభుత్వం అందరికీ సంక్షేమ పథకాలు అందిస్తోంది కదా...?
- కాషాయ సైనికుడు బండి సంజయ్ పై రూపొందించిన గీతాన్ని విడుదల చేసిన చంద్రశేఖర్ తివారీ.
- బలిరా...భళి భళిరే అంటూ సాగిన గీతానికి ఉత్సాహంతో చిందులేని బీజేపీ కార్యకర్తలు







**హుజురాబాద్,నవంబర్19(పీసీడబ్ల్యూ న్యూస్):** ఎవరేమనుకున్నా హిందుత్వం మాట్లాడుతూనే ఉంటానని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కుండ బద్దలు కొట్టారు. నా నోటి నుండి హిందుత్వం ఆగిపోయిందంటే అదేరోజు నా శ్వాస ఆగిపోయినట్లేనని స్పష్టం చేశారు. హిందుత్వ నినాదాన్ని గడప గడపకూ తీసుకెళ్లి తెలంగాణలో రామరాజ్యాన్ని తీసుకొచ్చి తీరుతామని స్పష్టం చేశారు. "పహల్గాంలో అవయవాలు చూసి హిందువులను కాల్చి చంపారు. హైదరాబాద్ లో ముత్యాలమ్మ, పెద్దమ్మ ఆలయాలను కూల్చివేశారు. గోరక్షకులపై ముస్లింలు కాల్పులు జరిపారు. నిజామాబాద్ లో ముస్లిం వ్యక్తి కానిస్టేబుల్ ను చంపారు. డీసీపీ చైతన్యపై దాడి చేసింది ముస్లిం. మరి అట్లాంటప్పుడు హిందుత్వం మాట్లాడకుండా ఎందుకు ఉండాలి? తెలంగాణలో గత ఎన్నికల ముందు వరకు అధికారంలోకి దాదాపు వచ్చేసినంత వాతావరణ ఏర్పడిందంటే దానికి కారణం హిందుత్వమే. జీహెచ్ఎంసీలో 4 కార్పొరేటర్లుంటే 48 స్థానాలను గెలిచామంటే దానికి కారణమూ హిందుత్వమే. కరీంనగర్ లో నేను ఎంపీగా గెలిచానంటే హిందుత్వమే కారణమని గల్లా ఎగరేసుకుని చెబుతా"అని తెలిపారు. నరేంద్రమోదీ ప్రభుత్వం హిందూ, ముస్లిం, క్రిస్టియన్ అనే తేడా లేకుండా అందరికీ అభివృద్ధి, సంక్షేమ పథకాలను అందిస్తున్నారని చెప్పారు. అయినప్పటికీ ఎన్నికలొస్తే మసీదుల్లో ఇమామ్, మౌలానాలంతా ముస్లింలందరితో ప్రతిజ తీసుకుని బీజేపీకి వ్యతిరేకంగా ఎందుకు ఓటు వేయిస్తున్నారో ఆత్మ విమర్శ చేసుకోవాలని కోరారు. ఈరోజు హుజూరాబాద్ పట్టణంలోని మధువని గార్డెన్ లో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గస్థాయి పోలింగ్ బూత్ అధ్యక్షులు ఆ పైస్థాయి నాయకుల సమావేశానికి హాజరైన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తోపాటు పార్టీ రాష్ట్ర సంఘటనా మంత్రి చంద్రశేఖర తివారీ, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, కరీంనగర్ ఇంఛార్జీ గంగిడి మనోహర్ రెడ్డి, కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, రెడ్డబోయిన గోపి, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ వైఫల్యాలపై రూపొందించిన 'కరపత్రం'తోపాటు సంతకాల సేకరణ పత్రాలను విడుదల చేశారు. కాంగ్రెస్ రెండేళ్ల పాలనా, బీఆర్ఎస్ పాలనా వైఫల్యాలపై ఈనెల 26న కరీంనగర్ పార్లమెంట్ పరధిలో ఇంటింటికీ వెళ్లి సంతకాల సేకరణ చేస్తామని ప్రకటించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ చేసిన ఉద్వేగ భరిత ప్రసంగంలోని ముఖ్యాంశాలు...రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ ఎన్నికలు నిర్వహించడానికి చిత్తశుద్ధి లేనేలేదు. కేవలం కేంద్ర నిధుల కోసమే ఎన్నికలు నిర్వహించాలనుకుంటోంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రెండేళ్లలో ఏ ఒక్క గ్రామ పంచాయతీకైనా నయాపైసా ఇచ్చిందా? ఇవ్వలేదు. అట్లాగే రేపు సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు ఓట్లేస్తే పైసలు ఎక్కడి నుండి తీసుకొస్తారు? ఎమ్మెల్యేకు కూడా సొంతంగా నిధులు లేనేలేవు. పొరపాటున కాంగ్రెస్ కు ఓటేస్తే పంచాయతీలకు ఒక్క పైసా కూడా రాదు. మరి పంచాయతీల నిధులు తెచ్చేది కేంద్రమే. 15వ సంఘం నిధులు, ఎంపీ లాడ్స్, జాతీయ ఉపాధి హామీ, సడక్ యోజన సహా గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులన్నింటినీ కేంద్రమే నిధులిస్తోంది. అట్లాంటప్పుడు కాంగ్రెస్ కు ఓటేసి ఏం లాభం? బీజేపీని గెలిపిస్తేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయనే వాస్తవాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరుతున్నా.విద్య, వైద్య రంగాలకు అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నం. కేంద్ర నిధులతోనే ఆయా రంగాల అభివృద్ధి జరుగుతోంది. ప్రభుత్వ ఆసుపత్రులకు ఎన్ హెచ్ఎం నిధులిస్తున్నాం. ఇవి సరిపోకపోతే సీఎస్సార్ నిధులతో అవసరమైన మెడికల్ పరికరాలను కొనుగోలు చేసి అందిస్తున్నాం. హుజూరాబాద్, జమ్మికుంట, హుస్నాబాద్, వేములవాడ ప్రభుత్వ ఆసుపత్రులకు రూ.5 కోట్ల సీఎస్సార్ నిధులతో మెడికల్ పరికరాలను అందజేసినం. హుజూరాబాద్ లో స్టేడియం కోసం రూ.10 కోట్లు విడుదల చేయబోతున్నాం. తెలంగాణకు సీఐఆర్ఎఫ్ కింద రూ.1200 కోట్లు తీసుకొస్తే... అందులో రూ.500 కోట్లను కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గానికి తీసుకొచ్చి ఖర్చు చేస్తున్నం. గన్నేరువరం చిరకాల వాంఛ గన్నేరువరం బ్రిడ్జి నిర్మాణం కోసం రూ.70 కోట్లు విడుదల చేయించినం. మరి కాంగ్రెస్ ప్రభుత్వం వద్ద నయాపైసా లేదు. మరి ఆ పార్టీకి ఓట్లేస్తే పంచాయతీలకు ఒరిగేదేముంది? గతంలో బీఆర్ఎస్ కు ఓటేసిన పాపానికి సర్పంచులు ఆత్మహత్య చేసుకునే దుస్థితి వచ్చింది. బీజేపీకి ఓట్లేసి గెలిపిస్తే పంచాయతీలకు నిధులు తీసుకొచ్చే బాధ్యత నేను తీసుకుంటా. అవసరమైతే సీఎస్సార్ నిధులు తీసుకొచ్చి పంచాయతీలకు ఖర్చు చేస్తా. ఈ విషయాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరుతున్నా.కాంగ్రెస్ రెండేళ్ల పాలనా వైఫల్యాలు, బీఆర్ఎస్ 10 ఏళ్ల వైఫల్యాలను వివరిస్తూ కరపత్రం రూపొందించాం. ఇంటింటికీ పంపాలి. అట్లాగే కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతూ ఈనెల 26 నుండి 'సంతకాల సేకరణ' కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నాం. ఈనెల 26న ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు మీ మీ పోలింగ్ బూత్ పరిధిలోని ఇంటింటికీ వెళ్లి కరపత్రం అందించి 'సంతకాల సేకరణ' చేయాలని కోరుతున్నా. ప్రజలందరి సంతకాలతో కూడిన పత్రాలను ప్రత్యేక రథం తయారు చేయించి మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్రస్థాయి అధికారులకు అందజేస్తాం. ఆ తరువాత కూడా కాంగ్రెస్ మెడలు వంచి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేదాకా ఆందోళనలను ఉద్యమం చేస్తాం.కాంగ్రెస్ రెండేళ్ల పాలన పూర్తయిన సందర్భంగా 'తెలంగాణ రైజింగ్ ఫెస్టివల్' నిర్వహించాలని నిర్ణయించడం సిగ్గు చేటు. ఏం సాధించారని తెలంగాణ రైజింగ్ ఫెస్టివల్ నిర్వహిస్తారు. మీకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే మీరు జరుపుకోవాల్సింది "తెలంగాణ రైజింగ్ ఫెస్టివల్" కానే కాదు.... "తెలంగాణ డౌన్ ఫాల్ ఫెస్టివల్ (తెలంగాణ పతన వేడుకలు) నిర్వహించుకుంటే బాగుండేది. లేకపోతే కాంగ్రెస్ సింకింగ్ ఫెస్టివల్ (కాంగ్రెస్ దిగజారుడు ఉత్సవాలు) నిర్వహిస్తామంటే బాగుండేది. మార్పు తెస్తామంటూ కాంగ్రెస్ పార్టీ "అభయ హస్తం" పేరుతో గత అసెంబ్లీ ఎన్నికల్లో 420 హామీలతో 42 పేజీల మేనిఫెస్టోను విడుదల చేశారు కదా? ఎన్ని అమలు చేశారో చెప్పండి. 100 రోజుల్లోనే 6 గ్యారంటీలు అమలు చేస్తామని ఊదరగొట్టారు కదా? మహిళలకు ప్రతినెలా 2,500, తులం బంగారం, స్కూటీ ఇచ్చారా? ఏటా రైతులకు, కౌలు రైతులకు 15 వేలు, వ్యవసాయ కూలీలకు 12 వేలు ఇచ్చారా? నిరుద్యోగులకు ప్రతి నెలా 4 వేల నిరుద్యోగ భ్రుతి ఇస్తామన్నారు కదా ఏమైంది? ఏడాదిలో లక్షల ఉద్యోగాల భర్తీ చేస్తామన్నారు ఎందుకు చేయలేదు? పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు, తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల స్థలం ఇస్తానన్నారు కదా? వృద్దులకు ప్రతినెలా 4 వేల పెన్షన్, విద్యార్థులకు 5 లక్షల భరోసా కార్డు, ప్రతి మండలంలో ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు చేస్తామని అసెంబ్లీ ఎన్నికల్లో ఊరూవాడా ఢంకా బజాయించి చెప్పారు ఏమైంది? రైతుల కోసం వరంగల్ డిక్లరేషన్ అమలు చేస్తామన్నారు. హైదరాబాద్ లో మీటింగ్ పెట్టి 'యూత్ డిక్లరేషన్' ప్రకటించారు. చేవెళ్లలో మీటింగ్ పెట్టి 'ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్' ను అమలు చేస్తామని భరోసా ఇచ్చారు. కామారెడ్డిలో మీటింగ్ పెట్టి బీసీలకు 6 నెలల్లోపే 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని "కామారెడ్డి డిక్లరేషన్"అని ప్రకటించారు. మరి వీటిలో ఏ ఒక్క డిక్లరేషన్ అయినా అమలు చేశారా? జూబ్లిహిల్స్ ఉప ఎన్నికల్లో గెలిచారని కాంగ్రెస్ సంబురపడుతున్నారు. ముస్లింల ఓట్లతో డబ్బులను నీళ్లలా ఖర్చు చేసి గెలిచారే తప్ప తెలంగాణలో కాంగ్రెస్ పట్ల తీవ్రమైన వ్యతిరేకత ఉంది. పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు గుణపాఠం తప్పదు. బీజేపీ కార్యకర్తలంతా కచ్చితంగా ఏదో ఒక ఎన్నికల్లో గెలిచి ప్రజాప్రతినిధులుగా గెలవాలని కోరుతున్నా. అప్పుడే ప్రజల కష్ట నష్టాలు అర్ధమవుతాయి. కచ్చితంగా పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్, వార్డు సభ్యులుగా పోటీ చేయాలని కోరుతున్నా. గ్రామాలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ప్రభుత్వం కేంద్రంలోని నరేంద్రమోదీదే. రైతులకు రెట్టింపు గిట్టుబాటు ధరను అందిస్తామని మాట ఇచ్చి నిలుపుకున్నం. క్రమం తప్పకుండా కిసాన్ సమ్మాన్ నిధులను అందిస్తున్న ఘనత మాదే. ఇగ బీఆర్ఎస్ పాలనలో ప్రజలు నరకయాతన చూశారు. పంచాయతీలకు తీవ్రమైన నష్టం జరిగింది. సర్పంచులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఆత్మహత్య చేసుకునే స్థాయికి చేరారు. సర్పంచులు అప్పులపాలు కావడానికి కారకులు బీఆర్ఎస్సే. ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలే. రూ.6 లక్షల కోట్ల అప్పు చేసి కూడా ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వకుండా రాష్ట్రాన్ని దోచుకున్నారు. ఈ విషయాలన్నీ ప్రజలకు వివరించాలని కోరుతున్నా.హిందుత్వం మాట్లాడాలా? వద్దా?... బరాబర్ మాట్లాడతా. బండి సంజయ్ నోటి నుండి హిందుత్వం ఆగిపోయిన నాడు నా శ్వాస ఆగిపోయినట్లే. బరాబర్ మాట్లాడి తీరుతా. బీజేపీ మూల సిద్ధాంతమే హిందుత్వం. ఆ హిందుత్వంతోనే వరుసగా 3 సార్లు కేంద్రంలోకి అధికారంలోకి వచ్చాం. పహల్గాంలో అవయవాలు చూసి హిందువులను కాల్చి చంపారు. హైదరాబాద్ ముత్యాలమ్మ, పెద్దమ్మ ఆలయాలను కూల్చివేశారు. గోరక్షకులపై ముస్లింలు కాల్పులు జరిపారు. నిజామాబాద్ లో ముస్లిం వ్యక్తి కానిస్టేబుల్ ను చంపారు. డీసీపీ చైతన్యపై దాడి చేసింది ముస్లిం. మరి అట్లాంటప్పుడు హిందుత్వం మాట్లాడాలా? వద్దా? తెలంగాణలో గత ఎన్నికల ముందు వరకు అధికారంలోకి దాదాపు వచ్చేసినంత వాతావరణ ఏర్పడింది. ఎట్లా ఏర్పడిందో తెలుసా? హిందుత్వంవల్లే. నేను హిందుత్వం కోసం, ప్రజల కోసం పోరాటం చేయాలనే అమిత్ షా చెప్పి నాకు బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి అప్పగించారు. హిందువులను ఓటు బ్యాంకుగా మార్చాం కాబట్టే జీహెచ్ఎంసీలో 4 కార్పొరేటర్లుంటే 48 స్థానాలను గెలిపించగలిగాం. హిందుగాళ్లు బొందుగాళ్లు అంటూ కేసీఆర్ హేళన చేస్తే హిందువులంతా ఒక్కటై బీఆర్ఎస్ ను ఓడించి హిందువుల సత్తా చూపారు. గల్లా ఎగరేసి చెబుతున్నా,కరీంనగర్ లో హిందూ ఓటు బ్యాంకు ద్వారానే నేను ఎంపీగా గెలిచిన. దుబ్బాక, హుజూరాబాద్, మునుగోడులో వేలాది మంది హిందుత్వం కోసం కార్యకర్తలు కష్టపడి పనిచేసి రామరాజ్యం కోసం కష్టపడి పనిచేశారు. ముస్లింలను పొగుడుతున్న పార్టీల నోట కూడా "జై శ్రీరాం' అనే మాట రావాలనే కసితో పనిచేస్తున్నా.నేనడుగుతున్నా,ముస్లింలకు మోదీ ప్రభుత్వం అన్ని సంక్షేమ పథకాలు అందిస్తోంది కదా? ఉచితంగా బియ్యం హిందువులకే కాదు ముస్లింలకు ఇస్తున్నారు. జాతీయ రహదారులు, కిసాన్ సమ్మాన్ నిధులుసహా సంక్షేమ పథకాలన్నీ హిందు, ముస్లిం, క్రైస్తవులు అనే తేడాలేకుండా అందరికీ ఇస్తున్నారు కదా? మరి ఆ ముస్లింలు బీజేపీకి ఎందుకు ఓట్లు వేయడం లేదు?. ఎన్నికలు జరిగితే ఇమామ్ లు, మౌలానాలు మసీదుల్లో మీటింగ్ పెట్టి ముస్లింలంతా ఒక్కటై బీజేపీకి వ్యతిరేకంగా ఓటేయాలని ప్రతిజ తీసుకుని ఎందుకు ఓట్లేస్తున్నరు. ఒక్కసారి గుండెమీద చేయి వేసుకుని ఆత్మ విమర్శ చేసుకోవాలి. 12 శాతం ముస్లింలు ఒక్కటై బీజేపీకి వ్యతిరేకంగా కరెక్టా? 80 శాతం మంది హిందువులను ఏకం చేసి ఓటు బ్యాంకు మారుస్తానంటే తప్పా? కాషాయ జెండా కన్పిస్తేనే అరెస్ట్ చేస్తున్న కాంగ్రెస్ నేతలు... 15 నిమిషాల టైమిస్తే హిందువులను కాల్చి చంపుతామని బెదిరించిన ఒవైసీని అరెస్ట్ చేయకుండా ఆయనతో కలిసి అంటకాగుతుంటే ఏమనాలి? ఎక్కడైనా మసీదులు కూల్చామా? లేదే... కానీ దేవాలయాలను ఎందుకు కూలుస్తున్నారు? గో హత్యలు ఎందుకు జరుగుతున్నాయి? ముస్లిం మహిళలు మా ఆడబిడ్డలుగా భావించి కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం వ్యతిరేకించినా ట్రిపుల్ తలాక్ తీసుకొచ్చిన ఘనత మోదీదే. ముస్లిం మహిళలు సంతోషంగా ఉండటం ఆ పార్టీలకు ఇష్టం లేదు. అయినా ఆ పార్టీలు సెక్యులర్ పార్టీలట. మేం మాట్లాడితే మతతత్వ వాది అంటారా? అట్లయితే మేం బరాబర్ మతతత్వవాదినే. ఇదే హిందుత్వ వాదంతో గడపగడపకూ తిరుగుతా. తెలంగాణలో రామరాజ్యాన్ని తీసుకొచ్చి తీరుతాం.

# రైతు సమస్యలతో రాజకీయం చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ

- రైతులు ఇబ్బంది పడకుండా ధాన్యం కొనుగోలు
- చిన్న సమస్యలను భూతద్దంలో చూపిస్తున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు



**గంగాధర,నవంబర్19(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలో కురిక్యాల గ్రామంలో సింగల్ విండో చైర్మన్ వెలిచాలా తిరుమలరావు మాట్లాడుతూ రాజకీయ లబ్ధి కోసం ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు రైతు సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పదేళ్లపాటు రైతులను అరిగోస పెట్టింది నాడు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీనే కురిక్యాల సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్ రావు గంగాధర మండలం కురిక్యాలలో విలేఖరుల సమావేశం. తమ రాజకీయ లబ్ధి కోసం బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ అధికార కాంగ్రెస్ ప్రభుత్వంపై పనిగట్టుకొని అబద్ధపు ఆరోపణలు చేస్తున్నారని కురిక్యాల సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిరుమలరావు పేర్కొన్నారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో నడుస్తున్న కొనుగోలు కేంద్రంలో రైతులు ఇబ్బంది పడకుండా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సహకారంతో ఇబ్బందులు లేకుండా చూస్తున్నామని తెలిపారు. కేంద్రాల్లో ఉన్న చిన్న చిన్న సమస్యలను బిఆర్ఎస్ నాయకులు భూతద్దంలో పెట్టి చూపించు రైతులను ఆందోళనకు గురి చేస్తున్నారని దుయ్యబెట్టారు. నాటి పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో రైతులు అరిగోసపడ్డ పట్టించుకున్న నాధుడే లేదని, క్వింటాలకు ఆరు కిలోల వరకు కట్ చేసి రైతులను ఇబ్బందులకు గురిచేసిన విషయాన్ని మర్చిపోలేదని గుర్తు చేశారు. కేంద్రాల్లో ఉన్న చిన్న చిన్న సమస్యలను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నారని తెలిపారు. 20 ఏళ్లుగా పరిహారం కోసం ఎదురుచూస్తున్న నారాయణపూర్ నిర్వాసితుల ఎదురుచూపుకు తెరదించుతూ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం రూ.23.50 కోట్లు మంజూరు చేయించారని తెలిపారు. పదేళ్లపాటు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ నారాయణపూర్ నిర్వాసితులను పట్టించుకోలేదని గుర్తు చేశారు. నారాయణపూర్ రిజర్వాయర్ పై పూర్తి అవగాహన ఉన్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పరిహారం మంజూరు చేశారని గుర్తు చేశారు. అబద్దాలతో కాలం గడుపుతున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇప్పటికైనా కళ్ళు తెరిచి, అభివృద్ధికి సహకరించాలని సూచించారు. ఇక్కడ మండల కాంగ్రెస్ అధ్యక్షులు పురుమల్ల మనోహర్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దుబ్బాసి బుచ్చన్న,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట కరుణాకర్,మాజీ జెడ్పిటిసి గునుకొండ బాబు,మాజీ ఎంపిపి రాజగోపాల్ రెడ్డి,పడితపల్లి కిషన్, మాజీ వైస్ ఎంపిపి కర్ర బాపురెడ్డి కాంగ్రెస్ నాయకులు సాగి అజయ్ రావు,బూరుగు గంగన్న,రేండ్ల రాజిరెడ్డి,రోమాల రమేష్,వంగల శ్రీనివాస్,ముద్దం నగేష్, కనకట్ల తిరుపతి,దోమకొండ మహేష్,జితేందర్ మరియు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిసి సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షురాలుగా కొరివి ధనలక్ష్మి

- ధనలక్ష్మి కష్టానికి తగ్గ ఫలితం లభించింది
- అభినందించిన జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య, జాతీయ మహిళా అధ్యక్షురాలు షర్మిలా సంపత్





**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్) :** 'జాతీయ బీసీ సంక్షేమ సంఘం' జాతీయ మహిళా ఉపాధ్యక్షురాలుగా ఖమ్మం నగరానికి చెందిన కొరివి ధనలక్ష్మి ఎన్నికైయ్యారు. ఈ విషయాన్ని ఆ సంఘం జాతీయ మహిళా అధ్యక్షురాలు షర్మిలా సంపత్ బుధవారం ప్రకటించారు. కొరివి ధనలక్ష్మి 1997 నుండే మహిళలను చైతన్యం చేస్తూ.. వారికి కుట్టు మిషన్ శిక్షణ, కుట్లు, అల్లికలు, బ్యూటీషన్ నేర్పించి మహిళలను ఆర్థికంగా సామాజికంగా ఎదిగేందుకు తన వంతు పాత్ర పోషించారు. స్వరాష్ట్ర సాధన కోసం తెలంగాణ ఉద్యమకారురాలుగా, తెలంగాణ టైలర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలుగా, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలుగా అనేక పదవులలో పనిచేసి ఎందరో మహిళలకు కొరివి ధనలక్ష్మి ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా కొరివి ధనలక్ష్మి మాట్లాడుతూ.. మహిళలు ఆర్థికంగా సామాజికంగా ఎదిగినప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుందని అన్నారు. మహిళలకు 33శాతం రిజర్వేషన్ ను పటిష్టంగా అమలు చేసినప్పుడే మహిళల ఎదుగుదలకు రిజర్వేషన్ కారణమవుతుందన్నారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షురాలుగా ఎన్నుకోవడంతో తనపై మరింత భారం పెరిగిందని గుర్తు చేశారు. తనను ఎన్నిక చేసినందుకు జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య, జాతీయ మహిళా అధ్యక్షురాలు షర్మిల సంపత్ లకు కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా కష్టానికి తగ్గ ఫలితం దక్కిందని తెలంగాణ టైలర్స్ యూనియన్ ఖమ్మం మామిళ్ళగూడెంకు చెందిన మహిళలు కొరివి ధనలక్ష్మిని శాలువాతో ఘనంగా సన్మానించారు.

# కోటి మంది మహిళలకు రెండు దఫాల్లో ఇందిరమ్మ చీరల పంపిణీ: సీఎం రేవంత్ రెడ్డి

**గ్రామీణ ప్రాంతాలలో నవంబర్ 19 నుంచి డిసెంబర్ 9 వరకు 65 లక్షల చీరల పంపిణీ**

**మార్చి 1 నుంచి మార్చి 8 వరకు పట్టణ ప్రాంతాలలో 35 లక్షల చీరల పంపిణీ**

**2034 నాటికి కోటీ మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ సంకల్పం**

**ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి దిశానిర్దేశం చేసిన సీఎం**







**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్) :** కోటి మంది మహిళలకు రెండు దఫాల్లో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. బుధవారం ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం లాంఛనంగా ప్రారంభించి సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్, వాకాటి శ్రీహరి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు లతో కలిసి వీడియో సమావేశం నిర్వహించగా, ఈ వీసీలో మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. భారతరత్న దేశ మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరాగాంధీ 108వ జయంతి సందర్భంగా 'కోటి మంది మహిళలకు కోటి చీరలు' పంపిణీ చేసే కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించిందని అన్నారు. మహిళలకు సోదరుడిగా పుట్టింటి నుంచి సారె అందిస్తున్నట్లు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తున్నామని అన్నారు. గ్రామం నుంచి జిల్లా మహిళా సమాఖ్య వరకు ఎటువంటి డ్రెస్ కోడ్ లేని కారణంగా వారికి గుర్తింపు లేకుండా పోయిందని, గత ప్రభుత్వ హయాంలో మహిళలకు ప్రాధాన్యం కల్పించకపోవడం, వడ్డీలేని రుణాల పంపిణీలో నిర్లక్ష్యం వహించారని అన్నారు. ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించాలని, మండల కేంద్రాలలో స్థానిక ఎమ్మెల్యే, ప్రజా ప్రతినిధులను ఆహ్వానించి చీరల పంపిణీ చేయాలని అన్నారు. 'మహిళల ఉన్నతి తెలంగాణ ప్రగతి' పేరుతో ఈ కార్యక్రమం అమలు చేయాలని అన్నారు. మహిళా సంఘాలకు 27 వేల కోట్ల రూపాయల వడ్డీలేని రుణాలను ప్రభుత్వం అందించిందని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడంతో పాటు బస్సులకు యజమానులుగా చేసేందుకు కార్యాచరణ అమలు చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు ఏకరూప దుస్తులు కుట్టే బాధ్యత కూడా మహిళా సంఘాలకు అప్పగించామని అన్నారు.మహిళా సంఘాలు ఆర్థికంగా ఎదిగేందుకు వారికి పెట్రోల్ బంక్, ఆర్టీసీకి బస్సులు అద్దెకు ఇవ్వడం, సోలార్ పవర్ ప్లాంట్ వంటి వివిధ వ్యాపారాల స్థాపనకు ప్రభుత్వం ప్రణాళికలు తయారు చేసిందని అన్నారు. గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు ధనసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ.. దేశానికి ప్రధాన మంత్రిగా అద్భుతంగా పరిపాలించిన మహా నాయకురాలు ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ఆమె స్ఫూర్తితో మహిళలంతా ఎదగాలని ఆకాంక్షిస్తూ సీఎం రేవంత్ రెడ్డి ఇందిరా మహిళా శక్తి సంఘాల సభ్యులకు చీరలు పంపిణీ కార్యక్రమం చేపట్టారని అన్నారు. సెర్ప్ అనే సంస్థ ద్వారా పేదరికం నిర్మూలనకు కృషి చేస్తుందని, ప్రైవేటు వడ్డీ వ్యాపారస్తుల వద్దకు వెళ్లే అవసరం లేకుండా మహిళా సంఘాలకు నేడు 20 లక్షల రూపాయల వరకు బ్యాంకు లింకేజీ రుణాలు పంపిణీ చేస్తున్నామని అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో 27 వేల కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు అందించామని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డిఆర్డిఓ సన్యాసయ్య, డిపిఓ ఆశాలత, మున్సిపల్ కమీషనర్లు, ఏపీఎం లు, మండల సమాఖ్య అధ్యక్షులు, కార్యదర్శులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి పెద్దపీట కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్**

**అడిగిన వెంటనే అభివృద్ధి పనులకు నిధులు మంజూరు**

**మంత్రి వాకిటి శ్రీహరికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు**

**37.20 కోట్ల రూపాయలకు అనుమతి**

**నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే రాగమయి విశేష కృషి**



**సత్తుపల్లి, నవంబర్19 (పిసిడబ్ల్యూ న్యూస్):** అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధి నిధుల కోసం ఖమ్మం జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు వాకిటి శ్రీహరిని హైదరాబాద్ సెక్రటేరియట్ లో బుధవారం సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కలిశారు. సత్తుపల్లి నియోజకవర్గం అభివృద్ధికి ఎస్డిఎఫ్ నిధులు 30 కోట్ల ఈజీఎస్ కింద మంజూరు చెయ్యాలని సంబంధిత పత్రాలు ఇన్చార్జ్ మంత్రి వాకిటి శ్రీహరికి ఇవ్వటం జరిగిందని అన్నారు. అదేవిధంగా కల్లూరు మండలం చెన్నూరు గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా నిర్మిస్తున్నటువంటి ఇంటిగ్రేటెడ్ స్కూల్ కు యజ్ఞరాయణపురం నుంచి చెన్నూరు వరకు 7 కోట్ల 20 లక్షల రూ.ల నిధులు రోడ్డు మంజూరు కొరకు మంత్రి దృష్టికి తీసుకోవడంతో.. అభివృద్ధి పనులకు ప్రభుత్వం ఎప్పుడు వెనకాడదని మంత్రి వెంటనే స్పందించి నిధులు తక్షణమే మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ కు ఆదేశించడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధి కొరకు అడిగిన వెంటనే నిధులు మంజూరు చేయటానికి సహకరించిన మంత్రివర్యులకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ నియోజక వర్గ అభివృద్ధి కోసం చేస్తున్న విశేష కృషిని ప్రజలు ప్రశంసిస్తున్నారు.

# ఆకాశమే హద్దుగా మహిళలు ఎదగాలి

**రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**

**రఘునాధపాలెం మండల కేంద్రంలో చిల్డ్రన్ హోమ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసిన మంత్రి తుమ్మల**







**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఆకాశమే హద్దుగా ఎదిగేందుకు మహిళలకు ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు.మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు బుధవారం రఘునాధపాలెం మండల కేంద్రంలో ఎంపిడిఓ కార్యాలయం వద్ద కోటి 35 లక్షల రూపాయలతో చేపట్టనున్న బాల సదనం భవన నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ... 'గరీబీ హఠావో' నినాదంతో పేదల అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమించిన మహా నాయకురాలు ఇందిరాగాంధీ 108వ జయంతి సందర్భంగా మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం ప్రారంభించడం సంతోషంగా ఉందని అన్నారు. సామాన్యులు, శ్రమ జీవులకు మేలు చేస్తూ ఇందిరాగాంధీ పరిపాలన పద్ధతుల్లో అనేక సంస్కరణలు అమలు చేశారని, ఇందిరమ్మ పాలన అంటే పేద ప్రజల పాలన అనే కీర్తి సంపాదించుకున్నారని మంత్రి తెలిపారు. ఆర్థికపరమైన సమస్యలు ఉన్నప్పటికి మహిళా సంక్షేమానికి కట్టుబడి అనేక కార్యక్రమాలను సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. రాష్ట్రంలోని మహిళలకు పుట్టింటి నుంచి అందించే సారే లాగా భావిస్తూ ప్రభుత్వం ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టిందని, కోటి మంది మహిళలకు కోటి చీరలు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. మహిళా సంఘాల్లోని వారికి ప్రత్యేకంగా గుర్తింపు లభించే విధంగా మహిళలకు ఇష్టమైన డిజైన్ తో కూడిన చీరను పంపిణీ చేస్తున్నామని అన్నారు. మహిళలు ఆకాశమే హద్దుగా ఎదగాలనే లక్ష్యంతో నీలం రంగు చీరలను పంపిణీ చేయాలని నిర్ణయించామని అన్నారు. ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంకు, సోలార్ విద్యుత్ ప్లాంట్ వంటి అనేక రంగాలలో మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుందని అన్నారు. సిరిసిల్లలోని చేనేత కార్మికులు తయారు చేసిన ఇందిరమ్మ చీరలను నవంబర్ 19 నుంచి డిసెంబర్ 9 వరకు మొదటి విడత గ్రామీణ ప్రాంతాల్లో 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు అందించాలని ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. కులగణన సర్వే ప్రకారం వచ్చిన సమాచారంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీర పంపిణీ చేయాలని మంత్రి అన్నారు. మహిళా సంఘాలు ఆర్థికంగా ఎదిగేందుకు పాఠశాల ఏక రూప దుస్తులు కుట్టే బాధ్యతలు అప్పగించడం జరిగిందని అన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ... ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని నేడు ముఖ్యమంత్రి ప్రారంభించారని అన్నారు. ఖమ్మం జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలలో 18 సంవత్సరాలు నిండిన మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే లక్షా 27 వేల మంది విద్యార్థులకు ఏకరూప దుస్తులు మహిళా సంఘాల ద్వారా కుట్టించి, కోటి 27 లక్షల రూపాయల ఆదాయం పొందారని అన్నారు. ఖమ్మం జిల్లాలో 5.8 మెగా వాట్ల సామర్థ్యంతో 2 సోలార్ విద్యుత్ ప్లాంట్ లను మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా మహిళా సంఘాలచే 35 కోట్లు ఖర్చు పెట్టి ప్రభుత్వ పాఠశాలలను బాగు చేసుకున్నామని అన్నారు. ప్రతి ఒక మహిళకు తప్పని సరిగా చీర అందుతుందని ఎటువంటి కంగారు పడాల్సిన అవసరం లేదని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎటువంటి ఫిర్యాదులు రాకుండా విజయవంతంగా చీరల పంపిణీ పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మహిళా సంఘాల సభ్యులు మాట్లాడుతూ.. వడ్డి లేని రుణాలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, జీరాక్స్ సెంటర్, స్త్రీ టీ స్టాల్స్, మహిళా మార్ట్ ఏర్పాటు వంటి అనేక మహిళా సంక్షేమ కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం సంతోషంగా ఉందని అన్నారు. పుట్టింటి చీర అందినట్లుగా ప్రభుత్వం నుంచి అందే ఇందిరమ్మ చీరను పరిగణించాలని అన్నారు. అనంతరం మంత్రి మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. 54 కోట్ల 13 లక్షల బ్యాంక్ లింకేజ్ రుణాల చెక్కు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, ఖమ్మం నగర కార్పొరేటర్లు, డీఆర్డీఓ సన్యాసయ్య, డి.డబ్యు.ఓ. రాంగోపాల్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ఈ యాకోబు, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, పంచాయతీ రాజ్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, ఆర్ డబ్ల్యు ఎస్ఇఇ లు పుష్పలత, మండల తహసీల్దార్ శ్వేత, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తూకాల్లో మోసం చేస్తున్న వ్యక్తులపై కేసు నమోదు

**లైసెన్స్ లేకుండా అక్రమ వ్యాపారం చేస్తే కఠినమైన చర్యలు**

**రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు**

**కాటలో మోసం రైతులు జాగ్రత్త**







**తల్లాడ, నవంబర్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్) :** తల్లాడ మండలంలో పలు గ్రామాలలో పత్తి కొనుగోలు చేస్తూ ఎలక్ట్రానిక్ కాటాల్లో రిమోట్ తో పత్తి తూకాన్ని తక్కువగా చూపిస్తూ మోసం చేస్తున్న ఆరుగురు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు ఎస్సై వెంకటకృష్ణ తెలిపారు.బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్సై వెంకటకృష్ణ మాట్లాడుతూ.. తల్లాడ మండలానికి చెందిన ఏలాంటి అనుమతులు లేకుండా పత్తి వ్యాపారం చేస్తున్న పలువురు వ్యక్తులు ఎలక్ట్రానిక్ కాటాలలో రిమోట్ తో క్వింటాకు15 కేజీల నుంచి 20 కేజీలు తక్కువ చూపిస్తూ మోసం చేస్తుండగా తల్లాడ పోలీసులు దాడులు నిర్వహించి ఆరుగురు వ్యక్తులను అరెస్టు చేశారు. వారితో పాటుగా 6 టాటా ఏసీ వాహనాలతో పాటు ఆరు ఎలక్ట్రానిక్ కాటాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా పత్తి కొనుగోలు చేస్తున్న 60 మంది వ్యాపారులపై బైండోవర్ కేసులు నమోదు చేశారని అన్నారు.రైతులు ఎంతో కష్టపడి సాగుచేసిన పంటలను అమ్ముకునే ప్రయత్నంలో దళారులు అక్రమ పద్ధతిలో కాటాలలో మోసం చేస్తూ తీవ్రంగా నష్టపరుస్తున్నారని తెలిపారు.అలాంటి వ్యాపారులపై రైతులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. లైసెన్స్ లేకుండా అక్రమంగా వ్యాపారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

# ప్రతి విద్యార్థికి పర్యావరణంపై అవగాహన కల్పించాలి...

**- భవిష్యత్ తరాలకు కలుషితం లేని ప్రకృతిని అందిద్దాం**

**- కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ చైర్మన్ లక్ష్మారెడ్డి..**



**సత్తుపల్లి,నవంబర్19(పిసిడబ్ల్యూ న్యూస్):**పట్టణంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం డిపార్ట్మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్, కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్, నాబార్డ్ సంయుక్తంగా నిర్వహిస్తున్న యంగ్ ఎర్త్ లీడర్స్ ప్రోగ్రాంలో భాగంగా మెడిసన్ గార్డెన్,కిచెన్ గార్డెన్, వాటర్ హార్వెస్టింగ్ పిట్, కంపోస్ట్ పిట్,జనరల్ ప్లాంటేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆడిషినల్ డైరెక్టర్ శ్రీనివాస చారి,ఏ యం ఓ ప్రభాకర్ రెడ్డి, కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ చైర్మన్ లక్ష్మారెడ్డి,యంగ్ ఎర్త్ లీడర్స్ రాష్ట్ర కో. ఆర్డినేటర్ యానాల వెంకట్ రెడ్డి,సత్తుపల్లి మండల విద్యాధికారి ఎన్. రాజేశ్వర రావు, మున్సిపల్ కమిషనర్ కే నరసింహాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి పర్యావరణ పై అవగాహన కల్పించి భవిష్యత్తుతరాలకు కలుషితం లేని ప్రకృతిని అందిద్దామని అన్నారు. మా తరం వారు కలుషితం లేని ప్రకృతిని చూశాం కానీ ఈ రోజుల్లో భూమి నీరు గాలి చివరికి మనం తినే ఆహారం కూడా కలుషితమై ప్రజల ప్రాణాలు తీసేస్తున్నాయని అన్నారు.నేటి బాలలే రేపటి పౌరులు అన్నారు, పెద్దలు మంచి ప్రకృతిని భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత మీపై ఉందని మీ పాఠశాలలో ప్రతి ఒక్కరి పుట్టినరోజు సందర్భంగా ఒక మొక్క నాటి మళ్లీ సంవత్సరం తర్వాత మీ పుట్టినరోజుకి మళ్లీ మొక్క యొక్క పుట్టినరోజు చేసి సమాజానికి ఆదర్శంగా నిలవాలని కోరారు.ప్రతి రక్ష బంధన్ రోజు వృక్షాబంధన్ చేసి మీ కుటుంబంలో ఒకరిగా గుర్తించాలని అన్నారు.మెడిసన్ గార్డెన్,కిచెన్ గార్డెన్,వాటర్ హార్వెస్టింగ్ పిట్,కంపోస్ట్ పిట్,జనరల్ ప్లాంటేషన్ ల ఉపయోగాలు పిల్లలకు వివరించారు.ఈ కార్యక్రమంలో పుడమి సంపాధకులు రమేష్ రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్. నాగేశ్వరరావు, మెంటార్ టీచర్ శ్రీదేవి,ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు ఎర్త్ లీడర్స్ సిజీ ఆర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నారాయణ విద్యార్థి సుప్రీత్, జాతీయ స్థాయి చెస్‌కి ఎంపిక!

- నారాయణ కిరీటం కరీంనగర్ కి చెందిన సుప్రీత్
- నారాయణ కళాశాలలో మొదటి సంవత్సర విద్యార్థి
- చదరంగం పోటీలలో జాతీయ స్థాయికి ఎంపిక
- అభినందనలు తెలిపిన కోర్, అసోసియేట్ డీన్స్ నటరాజన్, రమేష్ రెడ్డి




**కరీంనగర్ టౌన్ నవంబర్ 19(పిసిడబ్ల్యూ న్యూస్):** విద్య, క్రీడల రంగంలో కరీంనగర్ పేరును జాతీయస్థాయిలో మరోసారి నిలబెట్టాడు నారాయణ విద్యార్థి సుప్రీత్. కరీంనగర్‌కు చెందిన ఈ,ప్రతిభావంతుడైన విద్యార్థి, పాటి బ్రాంచ్, ఘనాపూర్ కొల్లూరు జోన్ నారాయణ విద్యా సంస్థలో మొదటి సంవత్సరం విద్యను అభ్యసిస్తున్నాడు.తాజాగా జరిగిన చదరంగం (చెస్) పోటీలలో జాతీయ స్థాయికి ఎంపికై సత్తా చాటాడు. ఈ విషయం తెలుసుకున్న కరీంనగర్ ముకరంపుర నారాయణ అసోసియేట్ డీన్ రమేష్ రెడ్డి, కోర్ డీన్ నటరాజన్, మరియు కళాశాల సిబ్బంది కలిసి సుప్రీత్‌ను ఘనంగా సన్మానించి, అభినందనలు తెలిపారు. జాతీయస్థాయిలోనే కాకుండా అంతర్జాతీయ స్థాయిలోనూ రాణించాలని వారు దీవించారు.అనంతరం అసోసియేట్ డీన్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ, నారాయణ విద్యా సంస్థలు కేవలం విద్యాభ్యాసంపైనే కాకుండా, విద్యార్థులను క్రీడలలోనూ, ఇతర జాతీయ స్థాయి పోటీలలోనూ ప్రోత్సహిస్తాయని తెలిపారు. “జాతీయస్థాయిలో ర్యాంకులు సాధించడమే కాకుండా, క్రీడల్లోనూ మా విద్యార్థులు సత్తా చాటుతున్నారు. దీనికి నిదర్శనమే సుప్రీత్ చదరంగం పోటీలో జాతీయస్థాయికి ఎంపిక కావడం” అని అన్నారు.**తండ్రి సంతోషం:**సుప్రీత్ తండ్రి మాట్లాడుతూ తన కుమారుడి విజయం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. “సుప్రీత్‌కు బాల్యం నుండే చదరంగంపై ఎంతో ఆసక్తి ఉండేది. నేను ప్రోత్సహించగా, 9వ తరగతి చదువుతున్నప్పుడే జాతీయ స్థాయి వరకు వెళ్ళాడు. అంతర్జాతీయ ర్యాంకులు, పలు పతకాలు కూడా సాధించాడు. గతంలో జాతీయ స్థాయిలో సిల్వర్ మెడల్ సాధించి రాష్ట్ర కీర్తిని నిలబెట్టాడు” అని గుర్తు చేసుకున్నారు.సుప్రీత్‌ను నారాయణ కళాశాలలో చేర్పించే సమయంలో కోర్ డీన్ నటరాజన్‌కు తన కుమారుడి చదరంగంపై ఉన్న ఆసక్తిని తెలియపరచగా, నటరాజన్ గారు పూర్తి ప్రోత్సాహం లభిస్తుందని హామీ ఇచ్చారు. “ఆ రోజు ఇచ్చిన హామీకి అనుగుణంగానే ఈరోజు సుప్రీత్ జాతీయ స్థాయి చదరంగంలో ఎంపిక కావడం చాలా సంతోషాన్ని కలిగిస్తోంది” అని తండ్రి తన కృతజ్ఞతను వ్యక్తపరిచారు.

# అండగా ఉంటాం అధైర్యపడవద్దు

- కాటేపల్లి కిరణ్‌ను పరామర్శించి ధైర్యం చెప్పిన ఎంపి





**కల్లూరు, నవంబర్19 (పిసిడబ్ల్యూ న్యూస్) :** అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరిన కాటేపల్లి కిరణ్ ను ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి బుధవారం పరామర్శించి అండగా ఉంటాం అధైర్య పడవద్దని ధైర్యం చెప్పారు. అనారోగ్యంతో ఖమ్మం స్తంభాద్రి హాస్పటల్లో చికిత్స పొందుతున్న కాంగ్రెస్ నాయకులు కాటేపల్లి కిరణ్ కుమార్ ను ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డి పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. అండగా ఉంటా అధైర్య పడకని భరోసా ఇచ్చారు. డాక్టర్లతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఆర్యవైశ్య సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వసుమర్తి చందర్ రావు, భాగం ప్రభాకర్ చౌదరి, తక్కెళ్ళపాటి దుర్గాప్రసాద్, మట్టూరి జనార్ధన్, ఆర్యవైశ్య ప్రముఖులు తదితరులు పరామర్శించారు.

# ప్రజల హృదయాల్లో కొలువుదీరిన నాయకురాలు ఇందిరాగాంధీ

ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన భీంరెడ్డి శ్రీనివాసరెడ్డి




**కూసుమంచి, నవంబర్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ప్రజలు హృదయాల్లో కొలువు తీరిన నాయకురాలు దివంగత ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ అని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఇన్చార్జి భీమ్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. క్యాంపు కార్యాలయంలో బుధవారం ఇందిరాగాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. తొలుత క్యాంపు కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశ ఖ్యాతిని పెంచి ఉక్కు మనిషిగా పేరు పొందిన ఘనత ఇందిరాగాంధీకే దక్కుతోందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో అన్ని వర్గాల వారి అభ్యున్నతి కోసం కృషి చేశారని గుర్తు చేశారు. ప్రస్తుతం కులాల మధ్య పోరాటం నడుస్తుందని, నేడు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలను ఓటు బ్యాంకులా వాడుకుంటున్నారని ఆరోపించారు. ప్రజా – సంక్షేమం కోసం పోరాడి దేశంకోసం ప్రాణత్యాగం చేసినవారిలో ఇందిరమ్మ కుటుంబం ముందుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బజ్జూరి వెంకటరెడ్డి, జూకూరి గోపాల్ రావు, బెల్లంకొండ వెంకన్న, ఎడవెల్లి రామిరెడ్డి, హఫీజుద్దీన్, భారీ వీరభద్రం, గుండా భూపాల్ రెడ్డి, ఆంతోటి వెంకన్న, కనతాల నాగయ్య, చాట్ల పరశురామ్, బెల్లంకొండ కిరణ్, బెల్లంకొండ శరత్, తంగెళ్ళ చంద్రయ్య, గుగులోతు బాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పెద్దలు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలు...



**సత్తుపల్లి, నవంబర్19(పిసిడబ్ల్యూ న్యూస్):** దేశ అభివృద్ధి కీ బంగారు బాటలు వేసిన నాయకురాలు,భారత తొలి మహిళా ప్రధానిగా అమూల్యమైన సేవలంధించిన స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు మట్టా దయానంద్ ఆధ్వర్యంలో ఆ మహనీయురాలు విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్, సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ తోట సుజలా రాణి, మాజీ కౌన్సిలర్స్ దూదిపాల రాంబాబు,సీనియర్ నాయకులు కమల్ పాషా, ఐ శ్రీను, సామెలు, మహిళా నాయకురాలు కుమారి, సరోజినీ,సత్తుపల్లి పట్టణం, మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యూత్, సత్తుపల్లి పట్టణం, మండలం, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# రైల్వే మ్యాను ఫ్యాక్టరింగ్ యూనిట్ పనులను పరిశీలించిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

- రైల్వే యూనిట్ పనుల్లో జాప్యం లేకుండా చూడాలి
- స్థానికులకు అన్యాయం జరగకుండా చూస్తాం
- భూములు కోల్పోయిన వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలి.
- గతం లోను కేంద్ర రైల్వే మంత్రిని కలిసి భూములు కోల్పోయిన వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు
- భూ బాధితులకు, స్థానికులకు ఉద్యోగాలపై పార్లమెంట్ లో ప్రశ్నిస్తా
- ఏడాదికి 600 కోచ్ లు ఇక్కడ తయారవుతాయి: వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య



**హన్మకొండ, నవంబర్ 19(పిసిడబ్ల్యూ న్యూస్):**కాజీపేట లోని రైల్వే మ్యాన్ ఫ్యాక్చరింగ్ యూనిట్ ను స్థానిక శాసన సభ్యులు కేఆర్ నాగరాజు తో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య సందర్శించారు. రైల్వే మ్యాన్ ఫ్యాక్చరింగ్ యూనిట్ లో జరుగుతున్న పనుల పురోగతి, మౌలిక వసతుల అభివృద్ధి, విభాగాల వారీగా జరుగుతున్న నిర్మాణ కార్య కలాపాలపై రైల్వే అధికారుల తో ఎంపీ డాక్టర్ కడియం కావ్య సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ, కాజిపేట కోచ్ ఫ్యాక్టరీ 30 ఏళ్ల కల నెర వేరబోతుందని అన్నారు. కాంగ్రెస్ పాలన లోనే ఇది సాధ్యమైందని, ప్రభుత్వ చిత్తశుద్ధికి ఇది నిదర్శనం అన్నారు. భూములు కోల్పోయిన వారికి అన్యాయం జరగకుండా చూస్తామని అన్నారు. భూ బాధితుల తో పాటు స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. గతంలో ఇదే అంశంపై కేంద్ర రైల్వే శాఖ మంత్రిని కలిసి కోరనని వెల్లడించారు. రైల్వే యూనిట్ లో స్థానికుల ఉద్యోగాలు కల్పించే అంశంపై పార్లమెంట్ లో సైతం తన గళం వినిపిస్తానని స్పష్టం చేశారు. ప్రస్తుతం మ్యాను ఫ్యాక్చరింగ్ యూనిట్ మార్చి నెలలో ప్రారంభ మవుతుందని అన్నారు. ప్రతి ఏడాది 600 ల కోచ్ లను ఇక్కడ సిద్ధం చేస్తారని పేర్కొన్నారు. ఏక్కడ పనులు జాప్యం జరగకుండా చూడాలని అధికారులకు ఎంపీ సూచించారు. అనంతరం రైల్వే అధికారులు మ్యాను ఫ్యాక్చరింగ్ యూనిట్ నమూనా వివరాలను ఎంపీకి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సి యం ఈ ఆనంద్, జి జి యం మురళీకృష్ణ, శర్మ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఐ బొమ్మ నిర్వహకుణ్ణి క్షమించాలి



**హన్మకొండ, నవంబర్ 19(పిసిడబ్ల్యూ న్యూస్):**ఐ బొమ్మ నిర్వాహకుడు రవి నీ క్షమించాలి అని సమాచార హక్కు చట్టం సాధన కమిటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సూర స్రవంతి గవర్నమెంట్ కి విజ్ఞప్తి చేసారు. ఐ బొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవి చేసింది తప్పు అయినందున పెద్ద మనసు చేసుకుని సినిమా ఇండస్ట్రీ వాళ్ళు అధికార ప్రభుత్వాం ఒక్క స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చి ఐ బొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవి నీ వదిలేయాలి అని మాట్లాడారు ఇమ్మడి రవి నీ పట్టుకున్నందుకు హైదరాబాద్ సి. పి సజ్జనార్ కి. సి. వి ఆనంద్ ని తెలంగాణ ప్రజలు చాలా అభినందిస్తున్నారు. అని అన్నారు ఐ బొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవి నీ పట్టుకున్నట్టే మూవీ రూల్స్ నిర్వాహకుడు నీ కూడా పట్టుకోవాలి అని అన్నారు సినిమా థియేటర్ లో సామాన్య ప్రజలు సినిమా చూడకుండా ఇష్టం వచ్చినట్టు టికెట్ల రేట్లు పెంచారు అని ఆవేదన వ్యక్తం చేశారు. సినిమా ఇండస్ట్రీ వాళ్లు అధికార ప్రభుత్వం కలిసి సామాన్య. ప్రజలు సినిమా చూసేలాగా టికెట్ల ధర నీ తగ్గించాలని సూర స్రవంతి డిమాండ్ చేశారు. సినిమా టికెట్స్ మీద ఉన్న ఇంట్రెస్ట్ రైతుల మీద ఉంటే మన రాష్ట్రం లో ఎలాంటి పేదరికం ఉండదని అన్నారు సినిమా చూసిన వాడి జేబు కాలి అవుతుంది సినిమా తీసిన వాడి ఆదాయం కోట్ల లో ఉంటుందని సూర స్రవంతి వాపోయారు ఐ బొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవి నీ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చి వదిలేసి కొన్ని రోజులు పోలీస్ నిఘాలో పెట్టీ ఇమ్మడి రవి తెలివి తేటలు నీ. సైబర్ క్రైమ్ పోలీసులు మంచి కి వాడుకోవాలని సూర స్రవంతి మాట్లాడారు.

# తోటి మిత్రుని కుటుంబానికి 50వేల ఆర్థిక సహాయం...

**ఖానాపూర్ నవంబర్ 19(పిసిడబ్ల్యూ న్యూస్):** ఖానాపూర్ మండలలోని అశోక్ నగర్ గ్రామనికి చెందిన దేశాబోయిన ప్రశాంత్ అనారోగ్యం కారణంతో మృతి చెందేను, ప్రశాంత్ యొక్క తోటి స్నేహితులు 2011 బ్యాచ్ ఎస్ఎస్సి బ్యాచ్ అందరు కలిసి తన యొక్క కుటుంబానికి కలిసి వారిని పరామర్శించి, తమ వంతు సహాయంగా 50 వేల రూపాయలు ఆర్థిక సహాయంగా వారి కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమలో 2011 ఎస్ఎస్సి బ్యాచ్ ప్రశాంత్ స్నేహితులు ఉన్నారు.

# గ్రంథాలయాలను పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం

- జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎక్కడ?
- జిల్లా గ్రంథాలయం డైరెక్టర్స్ ఎక్కడ?
- బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి -రాణా ప్రతాప్ రెడ్డి





**నర్సంపేట నవంబర్ 19(పీసీడబ్ల్యూ న్యూస్):** నర్సంపేట నియోజకవర్గం, నర్సంపేట పట్టణ గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్న అభ్యర్థుల కోరిక మేరకు గ్రంథాలయాన్ని సందర్శించిన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా౹౹ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యులకు చిత్త శుద్ధి ఉంటే వెంటనే గ్రంథాలయం చైర్మన్,డైరెక్టర్స్ నియమించాలి. పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్న యువతి,యువకులకు సదుపాయాలు సరిగా లేక అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారు,వెంటనే శాసన సభ్యులు ఈ విషయంపై దృష్టి పెట్టి గ్రంథాలయం సమస్యలు పరిష్కారించాలని భారతీయ జనతా పార్టీ తరుపున డిమాండ్ చేశారు.

# ఆయుర్వేద,నాటువైద్యాశాల విద్యఅర్హత,రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్స్ తప్పనిసరి

- లేనియెడల చర్యలు తప్పవు: డిప్యూటీ డిఎంఎచ్ఓ డా ప్రకాష్







**ఖానాపూర్ నవంబర్ 19(పీసీడబ్ల్యూ న్యూస్):** వరంగల్ జిల్లా కలెక్టర్ మరియు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు డిప్యూటీ డిఎంఎచ్ఓ డాక్టర్ ప్రకాష్ ఖానాపూర్‌మండల కేంద్రంలోని ఆయుర్వేద మూలికా వైద్యం, ప్రకృతి వైద్య కేంద్రాలుగా కొనసాగుతున్న అన్ని కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిఎంఎచ్ఓ డాక్టర్ ప్రకాష్ మాట్లాడుతూ ఆయుర్వేద వైద్యశాల,ప్రకృతి వైద్యశాల మూలిక వైద్యం లాంటి కేంద్రాలు నడపాలంటే తగిన విద్య అర్హత మరియు రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్స్ తప్పక కలిగి ఉండాలని ,నాటు వైద్యం చేయరాదని,క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్ నిబంధన ప్రకారం లేని వాళ్ళు వైద్యం వెంటనే ఆపేయాలని,బోర్డులు వెంటనే తీసివేయాలని అట్లాగే కొనసాగిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలోవైద్యాధికారి డాక్టర్ జ్యోతి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజయ్య హెల్త్ సూపర్వైజర్ దామోదర్ రెడ్డి హెల్త్ అసిస్టెంట్ భాస్కర్ పాల్గొన్నారు.

# ధైర్యంగా ఉండాలి: డాక్టర్ విజయకుమార్



**పెనుబల్లి, నవంబర్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్) :** మండల పరిధిలో కొత్త కారాయిగూడెం గ్రామంలో కాంగ్రెస్ నాయకులు కర్రీ కమలాకర్ కుమారుడు రాము ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. ప్రమాద విషయం తెలుసుకున్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డా.విజయకుమార్ బుధవారం రాముని పమర్శించారు. వారి నివాసంలో రామును కలుసుకొని ఆరోగ్య వివరాలు తెలుసుకున్నారు. ధైర్యంగా ఉంటేనే త్వరగా కోలుకుంటామని ధైర్యం చెప్పారు.సత్తుపల్లి ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్, పెనుబల్లి మండల అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, భాస్కర్ రావు, టేకులపల్లి శ్రీనివాసరెడ్డి, మాధవరెడ్డి, చీకటి రామారావు, పవన్ వంకాయలపాటి, సదా కర్రీ, కిషోర్ పోతురాజు, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# 'సామినేని హత్య'పై దశలవారీ పోరాటాలు

### నిందితుల అరెస్ట్ కు 25న నిరసన దీక్ష
### ఇది ముమ్మాటికీ రాజకీయ హత్యే..!
### రాష్ట్రవ్యాప్త ఉద్యమాలకు పార్టీల నిర్ణయం
### సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం
### హాజరైన బీఆర్ఎస్, సీపీఐ, సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్, న్యూడెమోక్రసీ నేతలు











**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్) :** చింతకాని మండలం పాతర్లపాడు గ్రామ మాజీ సర్పంచ్, సీపీఐ(ఎం) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ మాజీ సభ్యులు సామినేని రామారావు హత్యకేసు విచారణ పక్కదోవ పట్టేలా సాగుతోందని, ఘటన జరిగి 20 రోజులైనా నిందితులను అరెస్టు చేయటంలో పోలీసుల నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ 25వ తేదీన దీక్ష చేపట్టాలని వివిధ పార్టీలు, ప్రజాసంఘాల నేతలు పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) మధిర డివిజన్ కమిటీ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు అధ్యక్షతన ఖమ్మంలోని సుందరయ్య భవనంలో బుధవారం ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశానికి (బీర్ఎస్, సీపీఐ, సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్, న్యూడెమోక్రసీ, వివిధ ప్రజాసంఘాల నేతలు హాజరయ్యారు. రామారావు హత్యపై దశలవారీ పోరాటాలు చేపట్టాలని నిర్ణయించారు. రాష్ట్ర వ్యాప్తంగా సమష్టి ఉద్యమానికి పిలుపునిచ్చారు. **కుట్రపూరిత కోణంలో విచారణ : పోతినేని సుదర్శన్ రావు** కుట్రపూరిత కోణంలో రామారావు హత్యకేసు విచారణ సాగుతోందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు ఆరోపించారు. హత్య జరిగిన అక్టోబర్ 31వ తేదీన రామారావు సతీమణి స్వరాజ్యం ఫలానా వారు ఈ హత్యకు పాల్పడ్డారని పోలీసులకు ఫిర్యాదు చేసినా హంతకులను, కుట్రపన్ని హత్య చేయించిన వారిని ఇంతవరకూ అరెస్టు చేయలేదన్నారు. పోలీసు విచారణ హంతకులను, హత్యకు కుట్రదారులను పట్టుకునే పద్ధతిలో కాకుండా రామారావు కుటుంబం పైనో, ఆయన జీవితకాలం విశ్వసించిన పార్టీపైనో నేరం మోపే పద్ధతిలో సాగుతోందన్నారు. పిటిషన్ లో పేర్కొన్న నేరస్తులను ఇప్పటి వరకూ ఒక్కసారి కూడా విచారించలేదన్నారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ఒత్తిడి వల్ల నిందితుల నిర్ధారణలో జాప్యం జరుగుతోందని ఆరోపించారు. నిందితులు అధికార పార్టీకి చెందిన వారు కావటంతో కేసు వివారణ సరిగా చేయకుండా పోలీసులు నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. రామారావు హంతకులను వెంటనే అరెస్టు చేయని పక్షంలో రాష్ట్రవ్యాప్త ఆందోళనలకు పిలుపునిస్తామని, ఈ నిరసనలకు కలిసి రావాల్సిందిగా ఆయా పార్టీల నేతలకు పోతినేని విజ్ఞప్తి చేశారు. **కిరాయి హత్య సంస్కృతి ప్రమాదకరం : తాతా మధుసూదన్** కిరాయి హత్యల సంస్కృతిని ఆదిలోనే తుంచకపోతే మిగతాపార్టీల నాయకులకూ ప్రమాదమని ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్ ఆందోళన వ్యక్తం చేశారు. రామారావు హత్యను రాష్ట్ర సమస్యగా పరిగణించి తీవ్రంగా ఖండించాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ భావ ఘర్షణకు మాత్రమే ప్రాధాన్యం ఇస్తుంది తప్ప భౌతిక దాడులకు తమపార్టీ మద్దతు ఉండదన్నారు. హత్య జరిగి 20 రోజులైనా నిందితులను అరెస్టు చేయకపోగా.. పక్కదోవ పట్టేలా విచారణ సాగిస్తున్న పోలీసు అధికారులను బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. మధిర, పాలేరు నియోజకవర్గంలో అక్రమ పద్ధతుల్లో కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. ఉపముఖ్యమంత్రి సతీమణి మల్లు నందిని షాడో ఎమ్మెల్యేగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. విచారణలో జాప్యం ప్రభుత్వ, పోలీసుయంత్రాంగానికి సిగ్గు చేటన్నారు. జిల్లాలో ముగ్గురు మంత్రులుండి ఓ మంచి మనిషిని పొట్టన పెట్టుకున్న నిందితులను అరెస్టు చేయలేకపోతుండటాన్ని తప్పుబట్టారు. రామారావు హత్యోదంతంపై చేసే ఎలాంటి కార్యక్రమాలకైనా బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రకటించారు. **ఇదీ ముమ్మాటికీ రాజకీయహత్యే : సండ్ర వెంకటవీరయ్య** రామారావుది ముమ్మాటికీ రాజకీయహత్యేనని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. కిరాయి హత్యల సంస్కృతిని ఖండించాల్సిందేనన్నారు. మధిర నియోజకవర్గంలోనే మరో హత్యోదంతం గోవిందాపురం కేసు విచారణ ట్రయల్ రన్ జరుగుతుంటే పబ్లిక్ ప్రాసిక్యూటర్ ను తప్పించటాన్ని బట్టి అధికారపార్టీ కేసుల విచారణను ఏరకంగా పక్కదోవ పట్టిస్తుందో అర్థం చేసుకోవచ్చన్నారు. **న్యాయబద్ధ విచారణ చేయాలి : లింగాల కమలరాజ్** రాజకీయ హత్య కాదేమో..! అని ప్రజలను నమ్మించే ధోరణిలో కాంగ్రెస్ తీరు ఉందని జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లింగాల కమలరాజ్ ఆరోపించారు. ఈ కేసు విచారణ న్యాయబద్ధంగా సాగటం లేదన్నారు. తలైవీ (భట్టి సతీమణి) మెప్పు కోసం పోలీసు యంత్రాంగం పని చేస్తోందన్నారు. ఉన్నత రాజకీయ నాయకునిగా వేషం ఉంటే సరిపోదు... దాని వెనుక ఉన్న ద్వేషానికి నిదర్శనమే మధిర నియోజకవర్గంలో సాగుతున్న హత్యల పరంపర అని వ్యాఖ్యానించారు. **పక్కదారి పట్టేలా విచారణ : దండి సురేష్** రామారావు హత్యకేసు పక్కదారి పట్టేలా విచారణ సాగుతోందని సీపీఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ ఆరోపించారు. రామారావు హత్యను తమ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. కేసు విచారణలో పోలీసు, ప్రభుత్వయంత్రాంగం తీరు అనుమానించేలా ఉందన్నారు. **విచారణలో ఉద్దేశపూర్వక జాప్యం : గోకినేపల్లి వెంకటేశ్వర్లు** అధికారపార్టీ ఒత్తిడికి తలొగ్గి నిందితులను పట్టుకోవటంలో పోలీసులు ఉద్దేశపూర్వక జాప్యం చేస్తున్నట్టుగా కనిపిస్తోందని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వర్లు ఆరోపించారు. ఆధిపత్యం కోసం హత్యచేసినట్టు స్పష్టంగా కనిపిస్తున్నా.. ఇలా రాజకీయ హత్యకాదని అంటే మరి ఎలాంటి హత్యో నిరూపించాల్సిన బాధ్యత ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క పైనే ఉందన్నారు. **హత్యలతో కమ్యూనిస్టులను వెనక్కు నెట్టలేరు : లక్ష్మీనారాయణ** రాజకీయ హత్యకాకపోతే మకేంటనేది? నిరూపించాల్సిన బాధ్యత పోలీసులపై ఉందని సీపీఐ(ఎంఎల్ ) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ ప్రశ్నించారు. హత్యలతో కమ్యూనిస్టులను వెనక్కునెట్టలేదని అన్నారు. మధిర నియోజకవర్గంలో ఇరుగుతున్న హత్యలకు భట్టి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో సామినేని రామారావు కుమారుడు విజయ్, టీడీపీ జిల్లా నాయకులు కేతినేని హరీశ్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాచెర్ల భారతి, బండి రమేశ్, కళ్యాణం వెంకటేశ్వరరావు, వై.విక్రమ్, బొంతు రాంబాబు, మాదినేని రమేశ్. యర్రా శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు మెరుగు సత్యనారాయణ, సీనియర్ నాయకులు ఎం. సుబ్బారావు. ఎన్డీ నేతలు పరకాల లక్ష్మి, ముత్యాలు, జాన్ రెడ్డి, బచ్చలకూర రఖాన్సీ, కొల్లేటి నాగేశ్వరరావు, పీడీఎస్ యూ నాయకులు వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ తాతా మధుసూదన్



**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్) :** బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గ్రామ మాజీ సర్పంచ్ బత్తుల వీరారెడ్డి అమల ల కుమార్తె వివాహం ఇటీవల జరిగినది. బుధవారం సాయంత్రం కమలాపురం గ్రామంలోని బత్తుల వీరారెడ్డి గృహానికి విచ్చేసిన ఎమ్మెల్సీ, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్, మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్, తదితర నాయకులతో కలిసి నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు మండలం నుండి భారీగా హాజరయ్యారు. అందరిని ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా రైతుల పడుతున్న ఇబ్బందుల గురించి కొద్దిసేపు వారితో మాట్లాడారు. గ్రామంలో గంటపాటు అందరితో గడిపిన పార్టీ జిల్లా అధ్యక్షులు పార్టీ జిల్లా అధ్యక్షులుకి కమలాపురం బిఆర్ఎస్ గ్రామశాఖ మండల పార్టీ కమిటీ కృతజ్ఞతలు తెలియజేశారు. తొలుత పార్టీ నాయకులతో ముచ్చటించారు. మండల కార్యదర్శి గడ్డం వెంకట్ గృహంలో కొద్దిసేపు ఆగి కార్యకర్తలతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు బంకా మల్లయ్య, నాయకులు కోటి అనంతరాములు, మల్లేపల్లి శంకర్, తోటమల్ల గురుమూర్తి, నాగర్జున, షేక్ లాల్ సాహెబ్, సామినేని నాగేశ్వరరావు, ఓరుగంటి నాగేశ్వరరావు, వడ్డెల్లి కిరణ్, పచ్చ సీతారామయ్య, ఏలూరి రమేష్, కోడె బాబురావు, నెల్లూరి హనుమంతరావు, గ్రామశాఖ నుండి లింగస్వామి, మరికంటి శ్రీను, వెంకట నారాయణరెడ్డి, సిపిఎం పార్టీ నాయకులు కుక్కల రామచంద్రం, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉద్యమ గుమ్మంలో శతాబ్ది సంబురం

### బూటకపు ఎన్ కౌంటర్లను నిలిపి వేయాలి
### 21న జిల్లాకు శతాబ్ది ఉత్సవ ప్రచార జాతా
### నగర సమావేశంలో బాగం హేమంతరావు




**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ప్రజా ఉద్యమాల గుమ్మం ఖమ్మంలో శతాబ్ది ఉత్సవ ముగింపు సంబురాలు జరుగుతున్నాయని ఇవి కమ్యూనిస్టు పార్టీ పురోభివృద్ధికి, భవిష్యత్తు ప్రజా ఉద్యమాలకు దోహదం కానున్నాయని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. సభలకు సంబంధించి విస్తృత ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన తెలిపారు. ఖమ్మం నగర సమితి సమావేశం బుధవారం స్థానిక గిరిప్రసాద్ భవన్లో ఎస్కె జానిమియా అధ్యక్షతన జరిగింది. సభలో హేమంతరావు మాట్లాడుతూ లక్షలాది మంది ప్రజలను కదిలించేందుకు శ్రేణులు పని చేస్తున్నాయని ఇంటింటికి సభ సందేశాన్ని అందజేస్తున్నామన్నారు. దేశంలో జరుగుతున్న బూటకపు ఎన్ కౌంటర్లను వెంటనే నిలిపి వేయాలని ఆయన డిమాండ్ చేశారు. దశాబ్దాల పాటు ప్రజల కొరకు పని చేసిన వారిని పట్టుకొచ్చి కాల్చి చంపుతున్నారని హేమంతరావు ఆరోపించారు. మావోయిస్టు ఏరివేత పేరుతో కేంద్ర ప్రభుత్వం హింసా పూరిత చర్యలకు పాల్పడి మానవత్వాన్ని మంటగలుపుతుందన్నారు. ప్రభుత్వ వ్యతిరేక చర్యలకు పాల్పడిన వారు దొరికితే విచారించి చట్టం ద్వారా శిక్షించాలని అంతే కానీ అడవుల్లోకి తీసుకెళ్లి ఎన్ కౌంటర్ల పేరుతో హతమార్చే హక్కు ఎవరిచ్చారని హేమంతరావు ప్రశ్నించారు. కార్పొరేట్ల కనుసన్నల్లో మోడీ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ప్రకృతి సంపదను కార్పొరేట్లకు కట్టబెట్టే నేపంతో అడవుల నుంచి మావోయిస్టులను తరిమేస్తున్నారన్నారు. మడివి హిడ్మా సహా ఇటీవల జరిగిన ఎన్ కౌంటర్లన్నింటిపైన న్యాయ విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. అపరిపక్వతతో కొందరు బిజెపి నాయకులు రెచ్చగొట్టే ప్రకటనలు చేస్తున్నారని సమాజం పట్ల మావోయిస్టు ఉద్యమం పట్ల అవగాహన లేని మాటలు మాట్లాడుతున్నారని ఎర్రజెండాలను తుల నాడే ప్రయత్నం చేయడం మానుకోకపోతే ప్రజలే తగు రీతిలో బుద్ధి చెబుతారని ఆయన అన్నారు. **21న ప్రచార జాతా :** ఈనెల 21న సిపిఐ ప్రచార జాతా ఖమ్మంలోకి రానుందని హేమంతరావు తెలిపారు. ఈనెల 15న మహబూబ్ నగర్ జిల్లా గద్వాల్లో ప్రారంభమైన రెండవ జాతా, నవంబర్ 21న ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలోకి ప్రవేశించనుందన్నారు. నేలకొండపల్లి, ముదిగొండ, ఖమ్మం, వివిపాలెం, కొణిజర్ల, వైరా, తల్లాడ, ఏన్కూరు మీదుగా కొత్తగూడెం జిల్లాలోకి ప్రవేశిస్తుందన్నారు. దారి పొడవునా ప్రధాన కేంద్రాల్లో సభలు జరుగుతాయని హేమంతరావు తెలిపారు. ఈ జాతాకు శాసన మండలి సభ్యులు నెల్లికంటి –సత్యం, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల నర్సింహా నేతృత్వం వహిస్తున్నారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, రాష్ట్ర సమితి సభ్యులు మహ్మద్ సలాం, జిల్లా కార్యవర్గ సభ్యులు పోటు కళావతి, పగడాల మల్లేష్, మేకల శ్రీనివాసరావు, ఏనుగు గాంధీ, యానాలి సాంబశివరెడ్డి, ఏరియా కార్యదర్శులు నూనె శశిధర్, వరదా నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## "చలో" హైదరాబాద్.. గీత పనివారల రాష్ట్ర సదస్సును జయప్రదం కోరుతూ పోస్టర్ ఆవిష్కరణ



**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్) :** గీత వృత్తిదారుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర గీత పనివారల సంఘం ఆధ్వర్యంలో ఈనెల 22వ తేదీన నిర్వహించే రాష్ట్రస్థాయి సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ ఖమ్మం జిల్లా గీత పనివారల సంఘం ఆధ్వర్యంలో బుధవారం పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గీత పనివారల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తొండల సత్యనారాయణ, దూసరి శ్రీరాములు మాట్లాడుతూ గీత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయక ప్రభుత్వం మోసం చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికులకు చెల్లించాల్సిన రు. 13 కోట్ల బకాయిలను తక్షణమే విడుదల చేయాలని, గీత వృత్తి రక్షణ, వృత్తిదారుల సంక్షేమం, ఆధునికరణ వన పెంపకానికి పది ఎకరాల భూమిని కేటాయించాలని వారు పేర్కొన్నారు.గీత వృత్తిదారులందరికీ సేఫ్టీ కిట్స్ పంపిణీ చేయాలని, రాష్ట్రంలోని గీత సహకార సంఘాలన్నిటికీ సహకారం అందించాలని, రాజ్యాంగ సవరణ ద్వారా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ తక్షణమే అమలు చేయాలని తదితర సమస్యల పరిష్కారం కోరుతూ రాష్ట్రస్థాయి సదస్సును నిర్వహిస్తున్నట్లు ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి, రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు బొమ్మగాని ప్రభాకర్, డి.జి సాయిలు గౌడ్, పల్లె లక్ష్మణ్ గౌడ్, సదానంద గౌడ్, టి. వెంకట్ రాములు, అంబాల నారాయణ గౌడ్ తదితరులు పాల్గొంటారని ఈ సదస్సును గీత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గీత పనివారల సంఘం జిల్లా నాయకులు చేబ్రోలు ఇంద్రసేన,బంధం నాగేశ్వరరావు, చింతల వాసు మట్టా కాలేష్, మట్టా సైదా తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ యూనివర్సిటీ ఏర్పాటుచేయాలి

### యుఎస్ఎఫ్ఐ జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నిక
### జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా బోయినపల్లి అనిల్, బొట్ల సాగర్ ఎన్నిక
### రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్, రియంబర్స్మెంట్ విడుదల పట్ల కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి
### యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు తాటికొండ రవి, మాదం తిరుపతి




**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్) :** భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ (యుఎస్ఎఫ్ఐ) ఖమ్మం జిల్లాలో బుధవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లా స్థాయి సదస్సును నిర్వహించుకోవడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు తాటికొండ రవి, రాష్ట్ర కార్యదర్శి మాదం తిరుపతి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ లను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలి డిమాండ్ చేశారు. ప్రభుత్వ సంక్షేమ, గురుకులాల్లో మౌలిక వసతులు కల్పించాలి. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలి. కార్పొరేట్ పాఠశాలలో అవలంబిస్తున్న 12 గంటల విద్యాబోధన వల్ల విద్యార్థులు మానసికంగా కృంగిపోతున్నారని దీనిని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం అరికట్టాలి. పెండింగ్ లో ఉన్న మెస్, కాస్మోటిక్ చార్జీలను వెంటనే విడుదల చేయాలి. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల హాస్టల్లో ఫుడ్ ఇన్స్పెక్షన్ నిర్వహించాలి. శిథిలావస్థలో ఉన్న, అద్దె భవనాల్లో కొనసాగుతున్న ప్రభుత్వ విద్యా సంస్థలకు సొంత భవనాలు నిర్మించాలి. ఉన్నత డిగ్రీ కోర్సులకు ఫీజులు నిర్ణయించినట్టుగానే పాఠశాల, ఇంటర్మీడియట్ చదువులకు ప్రభుత్వమే ఫీజులను నిర్ణయించాలి. ప్రభుత్వ విద్యాసంస్థలు విద్యార్థినీలకు రక్షణ కల్పించాలి. పెండింగ్ లో ఉన్న హాస్టల్ మిస్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలి. జిల్లాకు యూనివర్సిటీని ఏర్పాటు చేయాలి. హాస్టల్లో మెనూ అమలు చేయని వార్డెన్ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి.దాదాపు 150 మంది విద్యార్థులు, నాయకులు జస్వంత్, యాకూబ్, అమృత్ కుమార్, సాయి, చంటి, లావణ్య, చందన, స్రవంతి, లతీఫా, షాహిన్ సుల్తానా పాల్గొన్నారు.

